# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం




2లో...

**ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి**


**జిల్లాలో 5621 కటుంబాలకు రూ. 282.98 కోట్ల రుణమాఫీ**

**సమస్యల పరిష్కారానికి కలెక్టరేట్‌లో హెల్ప్‌డెస్క్**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్**

మోతె, 18 జులై, ప్రభాతవార్త: రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన కోదాడ నియోజకవర్గ శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి అన్నారు.


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శుక్రవారం 19, జులై 2024 | 16 పేజీలు


## జిల్లాకు అత్యధికంగా రూ. 481.63 కోట్ల

వివరాలు 2లో..

# రుణమాఫీ నిధులు



**ఎవరైనా బ్యాంకర్లు పాత బాకీ కింద రుణమాఫీ జమ చేసుకుంటే చర్యలు**

**రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించిన రాష్ట్రం**

**జిల్లాలోని పాఠశాల మౌలిక వసతుల కోసం రూ. 60కోట్లతో పనులు**

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్గొండ అర్బన్, జులై 18 ప్రభాతవార్త : రుణ మాఫీ కింద రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లాకు రూ.481.63 కోట్ల నిధులు వచ్చాయని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖలు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. రైతులకు రెండు లక్షల లోపు ఒకేసారి రూ. 31 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి రాష్ట్రం దేశంలోనే చరిత్ర సృష్టించిందని తెలిపారు. రైతుల రుణాలను మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు నిర్వహించారు. ఇందులో భాగంగా గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలో గడియారం సెంటర్ నుండి రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయానా ట్రాక్టర్‌ను నడుపుతూ వేలాది మంది రైతులతో కలిసి ఎం.ఎన్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

# సాఫీగా కొనసాగుతున్న బదిలీల ప్రక్రియ

2లో...



భువనగిరి ప్రభాతవార్త: జిల్లాలో కొనసాగుతున్న బదిలీల ప్రక్రియ సాఫీగా సాగుతుంది. గురువారం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో ప్రభుత్వ ఉద్యోగుల బదిలీ ప్రక్రియలో భాగంగా జరుగుతున్న కౌన్సిలింగ్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే హాజరైయ్యారు.

# నీరు నిలిచి.. అవస్థలు

చిట్యాల రూరల్, జులై 18, ప్రభాతవార్త: నల్లగొండ జిల్లా చిట్యాల మండల పరిదిలోని హైదరాబాద్ - విజయవాడ 65వ జాతీయ రహదారిపై నిర్మించిన అండర్ పాస్ వంతెనల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. నిర్మాణ లోపాలతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే నీరు నిలిచి అపరిశుభ్రంగా మారుతోంది. రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. విద్యుత్ దీపాలు లేకపోవడంతో రాత్రిపూట అండర్‌పాస్ వంతెనల గుండా వెళ్ళడానికి ప్రజలు, వాహనదారులు భయపుడుతున్నారు. గుత్తేదారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన జాతీయ రహదారుల సంస్థ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఏళ్ళ తరబడి మండల పరిధిలోపలు గ్రామాల ప్రజలు ఈ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకునేవారు కరువయ్యారు.

- అండర్ పాస్ వంతెనలో నిలుస్తున్న వర్షపు నీరు
- వెలగని విద్యుత్ దీపాలు
- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
- పట్టించుకోని గుత్తేదారులు

2 లో..



# రాష్ట్రంలోనే జిల్లాకు అత్యధికంగా రూ. 481.63 కోట్ల రుణమాఫీ నిధులు

మొదటి పేజీ తరువాయి...

ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి ఆయా జిల్లాలోని రైతులతో రుణమాఫీపై ముఖాముఖి మాట్లాడారు. నల్గొండ జిలీఆ్ల తిప్పర్తి మండలానికి చెందిన రాజు అనే రైతుతో సైతం రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ సందర్భంగా నిర్వహిస్తున్న సదస్సులో భాగంగా 5 కిలోమీటర్ల మేర నల్గొండ జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. రైతు రుణమాఫీ ద్వారా నల్గొండ జిల్లాలో 83,121 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో 78,757 కుటుంబాలకు రుణమాఫీ చేసి రూ. 481.63 కోట్ల జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం నల్లగొండకు కేటాయించిందని మంత్రి వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం రూ. 31 వేల కోట్ల రైతులు రుణాలు మాఫీ చేయడం దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో చేసిన సాహసోపేత కార్యక్రమం అన్నారు. రైతులు అప్పులపాలు కాకూడదన్న ఉద్దేశంతోనే రుణమాఫీ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిదన్నారు. పేదవాడికి, ఆపదలో ఉన్న వాడికి, ప్రలజకుఎల్లప్పుడు తను అండగా ఉంటానని, రుణ మాఫీ కింద అత్యధికంగా నల్గొండ జిల్లాకురూ. 481.63 కోట్లు రాష్ట్రంలోనే అత్యధికంగా ఎక్కువ మొత్తంలో నిధులువచ్చింది నల్గొండ జిల్లాకే నని, రాబోయే రోజులలో వివిధ పథకాల కింద మరిన్ని ఎక్కువ నిధులు తీసుకువచ్చి జిల్లా ప్రజలకు అండగా ఉంటానని తెలిపారు. రుణమాఫీకి సంబంధించి రైతుల ఖాతాలలోనిధులు జమ కాకోయినా, లేదా ఎవరైనా బ్యాంరు పాత బాకీ కింద జమ చేసుకున్న నేరుగా తనకు గాని, జిల్లా కలెక్టర్‌కు గాని ఫోన్ చేయవచ్చని మంత్రి వెల్లడించారు. మరో వారం రోజుల్లో లక్షన్నర లోపు రుణాలు ఉన్న వారి రైతుల రుణాలు మాఫీ అవుతాయని ఆ తర్వాత వారంలో రూ. 2 లక్షల వరకు రుణాలు ఉన్న రైతు రుణమాఫీ చేయడం జరుగుతుందని ఆగష్టు చివరినాటికి రెండు లక్షల లోపు రుణాలు ఉన్న రైతులందరి రుణాలను మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పన తరగతి గదుల నిర్మాణం వంటి వాటికీ రూ. 60 కోట్లలతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అన్ని పాఠశాలల్లో డిజిటల్ తరగతుల నిర్వహణకు సమాలోచన చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఎస్ఎల్‌బిసి సొరంగం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పూర్తి కోసం గ్రీన్ ఛానల్‌లో నిధులను పెట్టించి 26 నెలల్లో పనులుపూర్తి చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని



మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు పంట రుణాల మాఫీలో భాగంగా రూ. లక్షలోపు రుణాలు ఉన్న రైతులందరికి గురువారం వారి బ్యాంకు ఖాతాలలో నిధులు జమ అవుతాయని తెలిపారు. ఈ విషయమై ఈ ఉదయమే బ్యాంకర్లతో సమావేశం నిర్వహించినట్టు తెలిపారు. రూ. లక్ష వరకు రుణమాఫీ ఖాతాలలో జమ చేయలని ఎట్టి పరిస్థితులలో రైతు రుణమాఫీ నిధులను ఇతర లోన్లకు కట్టుకోవద్దని స్పష్టం చేశారు. నేరుగా రైతుల ఖాతాలోని వేయాలని, రైతులను ఇబ్బందులు పెట్టవద్దని కోరినట్లు తెలిపారు. ఏదైన సాంకేతక సమస్యవల్ల రైతుల ఖాతాలలో నిధులు జమ కానట్లయితే జిల్లా స్థాయిలోఐదుమంది అధికారులతో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ సెల్‌లో ఏర్పాటు చేసిన సెల్ నెంబర్ 7288800023 నంబర్‌కు ఫోన్ ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు. వచ్చే సోమవారం నుండి వారం రోజులపాటు రుణమాఫీ పొందిన రైతుల రుణాలను రెన్యువల్ చేసే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టాలని బ్యాంకర్లతో కోరినట్లు ఆయన వెల్లడించారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ ఛైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటిసి పాశం రామ్ రెడ్డి, వంగూరి లక్ష్మయ్య మార్కెట్ కమిటి ఛైర్మన్ జూకూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ రమేష్ గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ వ్యవసాయ అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.





# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి...



గురువారం మోతె మండలం రైతు వేదికలో రైతు రుణ మాఫీ కార్యక్రమంలో భాగంగా రైతులతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్‌తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వం రుణ మాఫీ చేసి ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతిరెడ్డి ,ఉప ముఖ్యమంత్రి శాసనసభ స్పీకర్,శాసన మండలి ఛైర్మన్,మంత్రులు ఉన్నతాధికారులతో హైద్రాబాద్‌లో రుణమాఫీ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు.కార్యక్రమంలో భాగంగా కోదాడ నియోజకవర్గంలో 6 మండలాల్లో 16864 మంది రైతులకు రుణమాఫీ జరుగుతుందని, రుణమాఫీలో ఏమైనా సమస్యలు ,ఇబ్బందులు ఉంటే వ్యవసాయ అధికారులను సంప్రదించాలన్నారు.తదుపరి వరంగల్ డిక్లరేషన్‌లో రైతులకు ఇచ్చిన రుణమాఫీ అమలును ఆగష్టు 15 నాటికి తప్పక అమలు చేస్తుందని తెలిపారు. 12.12 2018నుండి 9.12.2023 వరకు రైతుల ఖాతాల్లో 2 లక్షల రుణమాఫీ నిధులు బ్యాంకులకకు చెల్లించనున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు.మొదటి విడతలో సూర్యాపేట నియోజకవర్గంలో 11623 కుటుంబాలు, తుంగతురినత 11209 కుటుంబాలు, కోదాడ 16564, హుజూర్ నగర్‌లో16521 కుటుంబాలు మొత్తం 56217 కుటుంబాలకు రుణమాఫీ జరిగినట్లు తెలిపారు.రైతులు రుణమాఫీలో ఏవైనా ఇబ్బందులు ,సమస్యలు ఉంటే ఆయా మండలాల వ్యవసాయ అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ 6281492368 ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.జిల్లాలో తేదీ 12.12 2018నుండి 9.12.2023 వరకు రైతులు తీసుకున్న రుణమాఫీ ఆగష్టు 15 నాటికి చెల్లింపులు చెయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏడిప శ్రీధర్‌రెడ్డి ,ఆర్‌డివో సూర్యనారాయణ, ప్రత్యేక అధికారి జిఎం పరిశ్రమలు సీతారాం నాయక్, తహసీల్దార్ సంఘమిత్ర,ఏవో అరుణ కుమారి, ఎంపి ఈవో హరిసింగ్‌నాయక్,రైతు సమన్వయ కమిటి ఛైర్మన్ గురవరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, మండల రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## సాఫీగా కొనసాగుతున్న బదిలీల ప్రక్రియ

మొదటి పేజీ తరువాయి...

రెవెన్యూ శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, జిల్లా పంచాయతీ శాఖ, జిల్లా పరిషత్, మున్సిపాలిటీ శాఖలకు సంబంధించి 187 మంది ఉద్యోగులకు కౌన్సిలింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవెఎన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్షాలోమ్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్, జిల్లా పరిషత్ సీఈఓ శోభారాణి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.



# నీరు నిలిచి.. అవస్థలు

మొదటి పేజీ తరువాయి...

**నిర్వహణ గాలికి...** మండలంలోని వెలిమినేడు, గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి గ్రామాల్లో జాతీయ రహదారిపై ఉన్న అండర్‌పాస్ వంతెనల గుండా ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు జంకుతున్నారు. సందరు గుత్తేదారు సంస్థ రోడ్ల మరమ్మతులతోపాటు అండర్ పాస్ వంతెనలు, సర్వీస్ రోడ్ల నిర్వహణ చేపట్టాల్సిన ఉంటుంది. వీటి నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారు. అండర్ పాస్, వంతెనల్లో,సర్వీస్ రోడ్డులో వర్షపు నీరు నిలిచి ఇబ్బందికరంగా మారుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. అదేవిధంగా విద్యుత్ దీపాలు లేక చీకట్లో వెళ్లాలంటే ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వానాకాలంలో అండర్ పాస్ వంతెనల్లో నీరు నిల్వ ఉండడం వల్ల అందులో నుండి వెళ్ళలేక రహదారిని అడ్డంగా దాటి వెళ్ళడంతో విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.

**అండర్ పాస్ వంతెనల్లో సమస్యలు ఇవే....**

- అండర్ పాస్ వంతెనలు చిన్నగా నిర్మించడంతో పెద్ద వాహనాలు వాటి గుండా వెళ్ళలేక ఇతర మార్గాల నుండి వెళ్ళవలసి వస్తుంది. దీంతో అపసవ్య దిశలో పెద్దవాహనాలు వస్తుండటంతో ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారు.
- అండర్ పాస్ వంతెనల్లో విద్యుత్ దీపాలు వెలగడం లేదని ఆయా గ్రామస్తులు వాపోతున్నారు.
- చిట్యాల పట్టణ శివారులోని పాలశీతలీకరణ కేంద్రం ఎదుట రైల్వే బ్రిడ్జి కింద, వెలిమినేడులో పబ్లిక్ అండర్ బ్రిడ్జి కింద వర్షాలకు నీరు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ప్రయాణికులు, ద్విచక్రవాహనదారులు, పాదాచారులు నీటిలో జారిపడి గాయపడుతున్నారు.



**వానాకాలంలో నరకప్రాయం..** చిట్యాల పట్టణ శివారులోని పాలశీతలీకరణ కేంద్రం ఎదుట రైల్వే బ్రిడ్జి కింద, పెద్దకాపర్తి గ్రామ బస్‌స్టేజి ఎదురుగా, వెలిమినేడుకు వెళ్ళే దారితో పాటు వ్యవసాయ భూములు, పరిశ్రమల్లోకి వెళ్ళేందుకు రెండు చోట్ల , గుండ్రాంపల్లి గ్రామాల్లో అండర్ బ్రిడ్జిలను నిర్మించారు. అయితే కొద్దిపాటి వర్షాలకే ఈ బ్రిడ్జిల్లో వర్షపు నీరు నిలుస్తుంది. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయం జరుగుతుంది. ద్విచక్ర వాహనదారులు అండర్ పాస్ వంతెనల నుండి వర్షాకాలంలో ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది. చిట్యాల శివారులోని జాతీయ రహదారిపై రైల్వే బ్రిడ్జి కింద వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులకు అంతరాయం ఏర్పడుతుంది.

### వర్షపు నీరు నిల్వకుండా చూడాలి

**దేశబోయిన నర్సింహ, వెలిమినేడు**



మా గ్రామంలో జాతీయ రహదారిపై అండర్ పాస్ వంతెనను నిర్మించారు.ఈ వంతెనలో విద్యుత్ దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ వీటి గుండా వెళ్లాలంటే ప్రజలు జంకుతున్నారు. అదేవిధంగా కొద్దిపాటి వర్షానికే ఈ వంతెనల్లో నీరు నిలుస్తోంది. దీంతో రోజుల తరబడి నీరు నిల్వ ఉండటంతో రాకపోకలు సాగించాలంటే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే ఈ సమస్య తీవ్రమవుతుంది. పలుమార్లు గుత్తేదారు సంస్థ ప్రతినిధులకు అధికారుల దృష్టికి తీసుకుపోయి ప్రయోజనం లేదు. శాశ్వతంగా ఈ సమస్యను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. విద్యుత్ దీపాలు కూడా ఏర్పాటు చేయాలి.

# గరిడేపల్లిలో దొంగల హల్‌చల్



– ఒకే రోజు మూడు ఇండ్లలో చోరి

*గరిడేపల్లి,జూలై 18 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన గరిడేపల్లిలో బుధవారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. ఏకంగా ఒకేరోజు రాత్రి మూడు ఇండ్లలో చోరికి పాల్పడ్డారు. దొంగతనం జరిగిన ఈ మూడు ఇండ్లకు చెందినవారు తాళాలు వేసి ఊరికి వెళ్లారు. తాళాలు వేసి ఉన్న ఇండ్లను గుర్తించిన దొంగలు ఈ దొంగతనానికి పాల్పడ్డారు. ప్రొపెషనల్ దొంగలు కావటంతో పక్కన ఇండ్లు ఉన్నప్పటికి అత్యంత చాకచక్యంగా దొంగతనానికి పాల్పడ్డారు. దొంగతనానికి పాల్పడే సమయంలో పక్కనే ఉన్న ఇంటికి కూడ బయటవైపు గడియపెట్టారు. గరిడేపల్లికి చెందిన రైస్‌మిల్లు యజమాని రామచందర్‌రావు ఇంటిలో, ఖాజామొయినోద్దీన్ ఇంటిలో, గట్టికొప్పుల సత్యనారాయణరెడ్డి ఇంటిలో దొంగతనం చేశారు. రామచందర్‌రావు కుటుంబం బెంగుళూరులోని కూతురు ఇంటికి వెళ్లగా, ఖాజా మొయినోద్దీన్ కుటుంబంతో కలిసి మొహరం పండుగకు కోదాడుకు వెళ్లారు. గట్టికొప్పుల సత్యనారాయణరెడ్డి కుటుంబం ఆసుపత్రి పనిమీద హైదరాబాద్‌కు వెళ్లినట్లు తెలిసింది. వీరందరు ఇండ్లకు తాళాలు వేసి వెళ్లగా తాళం వేసి ఉన్న ఈ ఇండ్లకు వెళ్లి తాళాలు పగులగొట్టి దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు. రామచందర్‌రావు ఇంటిలో సుమారు 2లక్షల 10వేలు నగదు పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఖాజా మొయినోద్దీన్ ఇంటిలో తులం బంగారం పోయినట్లు తెలిపారు.



గట్టికొప్పుల సత్యనారాయణరెడ్డి ఇంటిలో 3వేల రూపాయల నగదు పోయినట్లు తెలిపారు. అర్ధరాత్రి ఇద్దరు అగంతకులు తచ్చాడుతుండగా చూసిన ఒక వ్యక్తి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వెంటనే గస్తీ తిరిగినప్పటికి అగంతుకులు దొరకలేదు. అప్పటికే ఒక ఇంటిలో దొంగతనం చేసిన దొంగలు మిగతా రెండు ఇండ్లలో దొంగతనం చేసే సమయానికి పోలీసులు సైరన్ వేసుకుని పెట్రోలింగ్ చేయటంతో దొంగలు పరారయి ఉంటారని గ్రామస్తులు అనుమానిస్తున్నారు. లేని పక్షంలో మరింతగా సొమ్ము చోరికి గురయ్యేదని గ్రామస్తులు తెలిపారు. ఈమేరకు పోలీసులు విచారణ జరుపుతున్నారు. క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించారు. పరారయిన దొంగలకోసం పోలీసులు గాలిస్తున్నారు.

# పోలీస్ బెటాలియన్‌కు మా భూములు కేటాయించొద్దు

### తహశీల్దార్ కార్యాలయం ముందు భూ బాదితుల ధర్నా
### ధర్నాలో పాల్గొన్న సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్ నాయకులు

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 18 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని సర్వే నెం. 255లోని భూములను పోలీస్ బెటాలియన్‌కు కేటాయించవద్దని భూ బాదితులు, అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఐ, సిపిఎం, బిఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు. గత 70 సం.రాలుగా 130 కుటుంబాలకు చెందిన భూములను ప్రభుత్వ భూముల్లో వ్యవసాయం చేస్తూ పశువులు, గొర్రెలు, మేకలను మేపుతూ జీవనం సాగించేవారన్నారు. పూర్తిగా రాళ్లు, రప్పలతో నిండిన ఈ ఎర్రమట్టి గుట్టను పేదలు ఏళ్ల తరబడి చదును చేస్తూ వ్యవసాయ యోగ్యంగా మార్చుకున్నారన్నారు. నాటి నుంచి నేటి వరకు కొంత మందికి పట్టాలు ఇచ్చారని, మరికొంత మందికి ఇవ్వలేదన్నారు. పాస్ బుక్కులు పలుమార్లు ఉన్నతాధికారుల చుట్టూ తిరిగామని, తమకు న్యాయం చేయాలన్నారు. ఇప్పటికే పలుమార్లు పోలీస్ అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించారని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి రైతుల పక్షాన నిలబడి పోలీస్ బెటాలియన్‌కు భూములను కేటాయింపును ఉప సంహరించుకునేలా చూడాలన్నారు. అనంతరం



తహశీల్దార్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర నాయకులు కె.శ్రీనివాస్, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, పట్టణ కార్యదర్శి చిలువేరు అంజయ్య, సిపిఎం జిల్లా నాయకులు గుంటోజు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్రి నర్సింహా, తెలంగాణ భిక్షం, ఎడ్ల సత్తయ్య, ఎమ్మార్పిఎస్ నాయకులు వలిగొండ యాదయ్య, భూ బాదితులు మెగావత్ నర్సింహా నాయక్, నేనావత్ లక్ష్మణ్, చిలువేరు పెంటయ్య, నర్సింహా, నారాయణ, సత్తయ్య, ఉబ్బు రాములు, నేనావత్ రవి, చిలువేరు కృష్ణయ్య, రాములు, రమేష్, జంగయ్య, వెంకటేశం, ముత్యాలు, జంగమ్మ తదితరులున్నారు.

# మాట ఇచ్చాం.. రైతు భరోసా కల్పించాం

### : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

*చౌటుప్పల్, జూలై 18 ప్రభాతవార్త*

రైతుల సంక్షేమమే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. రుణమాఫీ వేడుకల్లో భాగంగా బుధవారం జైకేసారం సెక్టార్ పరిధిలోని కుంట్లగూడెంలో గత ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన రుణమాఫీ పథకం అమల్లో భాగంగా మొదటి విడతగా మండంలోని 1982 మంది రైతులకు రూ.లక్ష లోపు రుణమాఫీని వర్తింపజేస్తూ బుధవారం సిఎం రేవంత్‌రెడ్డి వర్చువల్‌లో రైతులు, ప్రజా ప్రతినిధులతో మాట్లాడారు. అనతంరం రైతు వేదిక ముందు సిఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మున్సిపల్ చైర్మన్ రాజు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలో భాగంగా ఈ రోజు రుణమాఫీ చేసి చూపించారన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హరిక్రిష్ణ, ఎంఎఓ ముత్యాల నాగరాజు, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, ఎంపిఓ నర్సింహారావు, ఎఇఓలు శంకరయ్య, నవీన్, బి.నవీన్, ఎం.శ్రావ్య, కాళ్యాణి, ఎండి.సీమా, లావణ్య, రవితేజ, కాంగ్రెస్ మండల అద్యక్షులు బోయ దేవేందర్, మాజీ వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహాగౌడ్, పెద్ద సంఖ్యలో రైతులు, రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### 11 లక్షల 14వేల గుట్కాలు స్వాధీనం : ఇద్దరి రిమాండ్

–వివరాలు వెల్లడించిన సిఐ సుధాకర్




**మిర్యాలగూడ, జూలై 18 ప్రభాతవార్త** రూ.11లక్షల 14వేల విలువైన నిషేదిత గుట్కా, పాన్‌మసాలాలను గురువారం మిర్యాలగూడ ఒన్‌టౌన్ పోలీసులు పట్టుకున్నారు. ఒన్‌టౌన్ సిఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం..నిషేదిత గుట్కా, పాన్‌మసాలాల అమ్మకాలు అరికట్టాలని జిల్లా ఎస్‌పి శరత్ చంద్రపవార్, మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజుల అదేశాల మేరకు ఒన్‌టౌన్ పరిధిలో విస్తృత తనిఖీలు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఓం ట్రేడర్స్, ఓంసాయి ట్రేడర్స్ రెండు షాపులను తనిఖీ చేయగా ఓంట్రేడర్స్‌లో రూ.3,46.370 విలువ కలిగిన నిషేదిత గుట్కాపొగాకు ఉత్పత్తులు లభించా యన్నారు. ఓంసాయిట్రేడర్స్ షాపులో తనిఖీ చేయగా రూ.7,67,640 విలువ కగలిన నిషేదిత గుట్కా, పొగాకు ఉత్పత్తులు గుర్తించినట్లు పేర్కొన్నారు.వాటి మొత్తం విలువ రూ.11,14,010 ఉందన్నారు. నిషేదిత గుట్కాలు విక్రయిస్తున్న గోపారపు రాజు, అకుతోట నర్సింహాలను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. భారీస్థాయిలో గుట్కాలు పట్టుకున్న సిఐ సుదాకర్, ఎస్‌ఐలు శ్రీనునాయక్, రవికుమార్, హెడ్‌కానిస్టేబుల్ రాధాకృష్ణ, కానిస్టేబుళ్లు ఎస్.వెంకటేశ్వర్లు, శ్రీను, నాగరాజు, మీనాలను ఎస్‌పి అభినందించి క్యాష్ రివార్డు ప్రకటించినట్లు మిర్యాలగూడ డిఎస్‌పి రాజశేఖర్‌రాజు తెలిపారు.

### అనుమానస్పద స్థితిలో మహిళ మృతి

*పెద్దవూర, జూలై 18 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని వై జంక్షన్ సమీపంలో నివసిస్తున ౨ మహిళ అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాణావత్ నాను(55) తన ఇంటిలో నివసిస్తూ పనులు చేసుకుంటూ ఉండేది. గురువారం మధ్యాహ్నం తన ఇంటిలో కిరాయికి ఉంటున్న మస్తాన్ అను వ్యక్తి ఆమెకు ఫోన్ చేయగా ఫోన్ ఎత్తకపోవడంతో ఇంట్లోకి వెళ్లి చూడగా మంచంపై మరణించి పడి ఉండట చూసి పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో మిర్యాలగూడ డీఎస్సీ రాజశేఖర్‌రాజు, సాగర్ సీఐ బీసన్న, పెద్దవూర ఎస్‌ఐ వీరబాబు ఆధ్వర్యంలో డాగ్‌స్క్వాడ్ క్లూస్ టీంను రప్పించి విచారణ చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం బాడీని ఆసుపత్రికి తరలించారు. విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### బీరు బాటిల్‌లో సిగరేట్ పీకలు

*సంస్థాన్‌నారాయణపురం, జూలై 18 ప్రభాతవార్త*





సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని సరళ మైసమ్మ వైన్స్‌లో యువకులు బుధవారం బీరు బాటిల్ కొనుగోలు చేశారు. సిగరేట్ పీకలు, దుమ్మూ.. దూళితో ఉన్న బాటిల్‌ను వైన్స్ సిబ్బంది యువకులకు అందించారు. వెంటనే చూసి ఇదేమిటని ప్రశ్నించడంతో నిర్లక్ష్యంగా సమాదానం చెబుతూ దురుసుగా ప్రవర్తించారని మద్యం ప్రియులు ఆరోపించారు. నిర్లక్ష్యంగా వ్యవహారించిన వైన్స్ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# వ్యవసాయంలో మితిమీరిన పురుగుమందుల వినియోగాన్ని తగ్గించాలి

కోదాడ,జూలై18,ప్రభాతవార్త : వ్యవసాయంలో రైతులు రసాయనక ఎరువులు, పురుగుమందుల మితిమీరిన వినియోగాన్ని తగ్గించాలని భారత ప్రభుత్వ రంగ సంస్థ ది ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ ట్రవన్కోర్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకర్ తెలిపారు. గురువారం స్థానిక రేడియో గురు 90.4 ఎఫ్ఎం రైతన్న కార్యక్రమం ద్వారా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఆమోదం పొందిన పీఎం ప్రనామ్ పథకం గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీఎం ప్రనామ్ పథకం ద్వారా భూమాతను సొంత తల్లిలా చూసుకోవడం, భూమిని ఆరోగ్యంగా ఉంచడం, తద్వారా భూమాత యొక్క పోషణ, మెరుగుదల, పునరుద్ధరణ కోసం ఈ పథకాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతులు వ్యవ సాయంలో రసాయనిక ఎరువులు, పురుగు మందుల మితిమీరిన వినియోగాన్ని తగ్గించా లన్నారు. పంటలలో అనేక రసాయనాల వాడకం వల్ల మానవజాతి క్యాన్సర్ వంటి తీవ్రమైన వ్యాధుల బారిన పడుతున్నాయని అన్నారు. నేల యొక్క పోషణ భద్రత కోసం భూసార ఆధారిత ఎరువులని వినియోగించాలని, సేంద్రియ ఎరువుల వినియోగం ఎంతో అవసరం అన్నారు. ఆర్గానిక్ కంపోస్ట్ వాడటం వలన నేలలో




సేంద్రియ కార్బన్‌ను పెంచుతుందని, నేల గుల్లబారడానికి నేలలో సూక్ష్మజీవులని పెంచడానికి ఉపయోగపడుతుందన్నారు. పీఎం ప్రనామ్ కార్యక్రమం ద్వారా భవిష్యత్ తరాలకు సుస్థిర వ్యవసాయం ఆరోగ్యవంతమైన నేలను అందిం చాలని ఈ కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ప్రోత్సహిస్తుందన్నారు. సహజ వనరుల సంరక్షణలో భాగంగా మైక్రో అరిగేషన్, మల్చింగ్, ఈరో టిలేజ్ ఫార్మింగ్, పంట మార్పిడి వంటి వ్యవసాయ పద్ధతుల్ని అనుసరించాలని రైతుల్ని కోరారు. దీనివల్ల భూసారం పెరుగుతుంది. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుంది. దీర్ఘకాలిక వ్యవసాయ ఉత్పాదకతను పెంచుతంది అన్నారు. ఆర్గానిక్ ఎరువును ఫెర్మెంటేషన్ పద్ధతి ద్వారా పోషకాల మోతాదు పెరుగుతుందనీ, మొక్కకు కావాల్సిన రూపంలో పోషకాలు అందు తాయని, పంట పెరుగుదల, రక్షణ వ్యవస్థ అభివృద్ధి చెందు తుందని రైతులకు వివరించారు. రైతులు భూసార పరీక్షలు ఆధారంగా పంటలను ఎంపిక చేసుకోవాలని, పంట మార్పిడి పద్ధతి ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ఫ్యాక్ట్ సాయిల్ టెస్టింగ్ ల్యాబ్ ద్వారా ఏటా పదివేలు పైగా రైతు పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి నేలలోని పోషకాలను రైతులకు తెలియజేస్తుందన్నారు. ముఖ్యమైన పోషకాలు అయిన నత్రజని, భాస్వరం, పొటాసియం ఆహార పంటలకు 4:2:1 నిష్పత్తిలో వాడమని సిఫార్సు చేస్తుండగా, రైతులు మాత్రం భాస్వరం పొటాష్ సిఫార్సు చేసిన దానికన్నా తక్కువగాను, నత్రజని పోషకాన్ని సిఫార్సు చేసిన దానికకన్నా రెండు నుంచి రెండున్నర రేట్లు అధికంగా వాడుతున్నారని, దీనివల్ల పోషకాల సమతుల్యత నేలలో దెబ్బతింటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్ట్ ఖమ్మం జిల్లా సీనియర్ ఆఫీసర్ శ్రావణ్, రేడియో గురు 90.4 ఎఫ్ఎం ఫౌండర్ డైరెక్టర్ బాదే రాము పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

-ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్

**అనంతగిరి,జూలై18,ప్రభాతవార్త :** మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండల పరిధిలోని లక్కవరం గ్రామ శివారులోని ఎస్‌కె నాజర్ సుమారు 10 ఎకరాల 20 కుంటలు వ్యవసాయ భూమిలో గురువారం కోదాడ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ వెంకట్ ఆయిల్ ఫామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొక్కలు నాటిన నాలుగో సంవత్సరం నుంచి దిగుబడి ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. మెగా ఆయిల్ ఫామ్ సాగు చేపట్టి రైతులు అధిక లాభాలు సాధించాలని అన్నారు. అనంతరం రైతులకు రైతు డైరీని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ ఉద్యానవన అధికారి రవి నాయక్, కోదాడ డివిజన్



పతాంజలి ఫుడ్స్ లిమిటెడ్ అధికారి వెంకటేష్, మండల ఫీల్డ్ అసిస్టెంట్ మట్టపల్లి నరేష్, గ్రామ పెద్దలు బుర్రా పుల్లారెడ్డి, బుర్రా నరసింహారెడ్డి, కబీర్ సాహెబ్, బాబు నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ నిర్ణయంతో సంబురాలు

నడిగూడెం,జూలై18,ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీకు నిర్ణయించడంతో గురువారం నడిగూడెం రైతు వేదిక వద్ద సంబురాలను నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లైవ్‌లో రైతులతో మాట్లాడారు. వ్యవసాయ శాఖ అధికారులు, లబ్ధిదారులు, రైతు వేదికలో జరిగిన సంబురాలను వీక్షించారు. ముందుగా రూ.1లక్ష రుణమాఫీను అమలు చేస్తూ మాఫీ సొమ్ము రైతుల ఖాతాలో జమ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ యాతాకుల జ్యోతిమధుబాబు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ .. ప్రభుత్వ నిర్ణయం చారిత్రాత్మకమని అన్నారు. యేండ్ల తరబడి ఎదురుచూస్తున్న రైతుల ఆశలు నెరవేరాయని అన్నారు. ఆగష్టు 15లోపు అర్హులందరికి రుణమాఫీ పైకం బ్యాంకుల ఖాతాల్లో జమ చేస్తామని వారు పేర్కొన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో సంబురాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిదులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నడిగూడెం,జూలై18,ప్రభాతవార్త : జాతీయ రహదారి నుంచి గ్రామాలకు వెళ్ళే రహదారుల పక్కన పొలాల్లో ఒంటరిగా పనిచేస్తున్న వారి వద్దకు సహాయం కావాలంటూ గుర్తు తెలియని యువకులు వస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అజయ్‌కుమార్ అన్నారు. 24 నుంచి 28 సంవత్సరాలు లోపు వయస్సు ఉన్న గుర్తు తెలియని యువకులు ద్విచక్రవాహనాలపై వచ్చి మహిళల మెడలలోని గొలుసులను తెంచుకెళ్తున్నారని అన్నారు. గుర్తు తెలియని యువకులు గ్రామాల్లో వాహనాలపై తిరిగితే వెంటనే 100కు కాల్ చేయాలని లేదా స్థానిక ఎస్సై మొబైల్ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి అనుమానితులను పట్టుకునేందుకు పోలీసులకు సహకరించాలని ఎస్సై అజయ్‌కుమార్ కోరారు.

## కాంగ్రెస్ నాయకుల క్షీరాభిషేకం

నడిగూడెం,జూలై18,ప్రభాతవార్త : ప్రభుత్వం రూ.2లక్షల రుణమాఫీ అమలు చేసినందుకు గాను మండల కేంద్రమైన నడిగూడెంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం క్షీరాభిషేకం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి



ఫ్లెక్సీలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ... రుణమాఫీ పథకం దేశానికి ఆదర్శమని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్ని అమలు చేసి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుండు మహేందర్‌గౌడ్, శ్రీనివాస్, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## కోదాడ వార్త



## సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్ఫూర్తిని అందించాలి

కోదాడ,జూలై18,ప్రభాతవార్త : జూనియర్ కళాశాలలో కొత్తగా చేరే జూనియర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు మార్గదర్శనం వహించి, వారితో స్నేహభావంతో మెలగాలని ఎన్‌ఆర్ఎస్ కళాశాల చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. పట్టణంలోని ఎన్‌ఆర్ఎస్ జూనియర్ కళాశాలలో గురువారం జూనియర్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన స్వాగత



కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ.. కొత్తగా కళాశాలలో చేరే విద్యార్థుల్లో కళాశాల పట్ల వున్న భయాందోళనలు తొలగించేందుకు, వారు కాలేజీ వాతావరణానికి అలవాటు పడేందుకు ఈ కార్యక్రమలు ఉపయోగపడతాయన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్స్‌కు విద్యా స్ఫూర్తిని అందించాలని, జూనియర్ విద్యార్థులు సీనియర్ల సలహాలు సద్వినియోగం చేసుకొని చదువులో రాణించాలని కోరారు. సీనియర్, జూనియర్ విద్యార్థులు పరస్పరం సహకారం అందించుకొని కళాశాలకు మంచి పేరు తేవాలని కోరారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల రావు, వైస్ ప్రిన్సిపాల్ జీవీ, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వాములు కావాలి: సిఐ

మునగాల,జూలై18,ప్రభాతవార్త :



మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలని సిఐ రామకృష్ణారెడ్డి తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ గంజాయికి అలవాటు పడి యువత జీవితాలను బలి చేసుకుంటున్నారని అన్నారు. విద్యార్థికి ఇంటర్మీడియట్ కీలక దశని ప్రతి విద్యార్థి సన్మార్గంలో నడుచుకోవాలన్నారు. విద్యార్థులు డ్రగ్స్ దూరంగా ఉండటం కాక సమాజంలోని తమ కుటుంబంలోని మిగతా వారందరినీ స్నేహితులని కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేలా కృషి చేయాలన్నారు. ప్రతి విద్యార్థి తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే దిశగా విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అంబేద్కర్, నాగేశ్వరరావు, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మునగాల రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

**మునగాల,జూలై18,ప్రభాతవార్త :** మునగాల రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రైతు వేదికలో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు ముఖాముఖి కార్యక్రమాన్ని వీక్షించారు. అనంతరం కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్ కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శిరీష, తహసిల్దార్ ఆంజనేయులు, ఏవో అనిల్ కుమార్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఓఆర్‌డి భోపాల్ రెడ్డి, ఏఈఓలు ఉప్పయ్య, ముస్తఫా, నాగు భవా,ని తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీని నిలబెట్టుకుంటూ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేస్తుంది

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం





**చిట్యాల రూరల్, జులై 18, ప్రభాతవార్త:**
తెలంగాణరాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తే రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పిన హామీని నిలబెట్టుకుంటూ మొదటి విడతగా రూ. లక్షలోపు రుణమాఫీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, మూడు విడతల్లో పూర్తిగా అమలు చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదికలో రైతు నేస్తంలో భాగంగా రైతు రుణమాఫీ 2024 నిధులు విడుదల కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియోకాన్ఫరెన్స్ కార్య క్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా రూ. 31వేల కోట్లతో రైతులకు రుణమాఫీ తెలంగాణ కాంగ్రెస్ సర్కారు మాత్రమే అమలు చేస్తుందన్నారు. ఎవరు ఎన్ని ఛాలెంజ్‌లు చేసినా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతురుణాలు మాఫీ చేస్తూ వ్యవసాయం దండగ కాదు. పండగఅని నిరూపించి, రైతు పక్షపాతిగా నిలిచారన్నారు. రైతుల రుణాలను మాఫీ చేసిన సిఎం రేవంత్‌రెడ్డికి ఆయన నకిరేకల్ నియోజకవర్గ రైతుల తరపున ధన్యవాదాలు తెలిపారు. నేడు నకిరేకల్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో ర్యాలీలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలపాలని ఆయన రైతులను, కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కోరారు. అనంతరం రైతులతో కలిసి ఆయన ట్రాక్టర్ నడుపుతూ గ్రామంలో ర్యాలీలో చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడినల్లగొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, చిట్యాల ఎంపిడివో జయలక్ష్మి, నకిరేకల్ ఏడిఏ రామారావు నాయక్, ఏవో పగిడిమర్రి గిరిబాబు, చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్‌లు పిశాటి భీష్మారెడ్డి, నర్రా మోహన్‌రెడ్డి, మాజీ ఎంపిటిసిలు, వడ్డేపల్లి లక్ష్మయ్య, ఎద్దులపురి కృష్ణ, డిసిసి కార్యదర్శి పోకల దేవదాసు, ఉపాధ్యక్షుడు కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, చిట్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినరసింహ, మాజీ సర్పంచులు అంతటి వెంకటేష్ గౌడ్, జనగాం రవీందర్‌గౌడ్, నాయకులు కోనటి యాదగిరి, పల్లపు బుద్దుడు, చెరుకు సైదులు, అద్దెల లింగారెడ్డి, గుత్తా యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మహా పూర్ణాహుతి

### ముగిసిన శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఏకాదశిమహాయజ్ఞం



**కట్టంగూర్, జూలై 18,ప్రభాతవార్త**
జిల్లాలోనే ఏకైక శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంగా వాసికెక్కిన కట్టంగూరు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో స్వామివారి వార్షిక ఏకాదశి మహాయజ్ఞం గురువారం మహా పూర్ణాహుతితో వైభవంగా ముగిసింది.లోకకళ్యాణార్థం ఆలయంలో ఏడాదిపాటు సంకల్పించిన ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమం ఇలాంటి విఘ్నాలు లేకుండా నిర్విఘ్నంగా కొనసాగి తొలి ఏకాదశి పర్వదినంతో పూర్తయింది. మహా యాగం పరిసమాప్తిని పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్య క్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఓం నమో నారాయణ...లక్ష్మీనారాయణ స్వామికి జై... అన్న నామస్మరణలు మిన్నంటాయి. ఈసందర్భంగా లక్ష్మీనారాయణ స్వామి వారి మూలవిరాట్‌తో పాటు ఉత్సవ విగ్రహాలకు కనకదుర్గ అమ్మవారికి, వారాహిదేవికి పంచామృతాలతో పాటు కుంకుమభిషేకాలు చేశారు. అనంతరం యాగ క్రితం ప్రారంభించి శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయ అర్చకులు రామడుగు శ్రీనివాసశర్మ, వారి తనయుడు పంచాంగ కర్త రామడుగు అశ్విన్ కార్తీక్‌శర్మ,కౌలక్ రోహిత్ శర్మ, రుద్రాభట్ల జితేందర్ శర్మల ఆధ్వర్యంలో యాగ క్రతువును జరిపించారు. ఈకార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూర్ణాహుతిలో పాల్గొన్నారు. యాగం అనంతరం 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి శివశంకర్ స్వాతి, మీలా వేణు మాధవ్ పావని, ఇల్లందుల రామ్మూర్తి సంధ్య, గుండు వెంకన్న రూప దంపతులతో పాటు గుడిపాటి సంధ్యా, గూడుపల్లి వాసవి, ఇల్లందుల మణెమ్మ, ఇల్లందుల పద్మ, ఇల్లందుల జ్యోతి, కంచర్ల విజయమ్మ, నల్ల వాసవి, సాధువనిత, ఆలయ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్, సీనియర్ జర్నలిస్టు ఇల్లెందుల గోపీనాథ్, ఓరుగంటి హరిబాబు, కోమటి భాస్కర్, రెడ్డిపల్లి సైదులు, కడవేరు మల్లికార్జున్, రాపోలు వెంకన్న, మీలా వేణుమాధవ్,బండారు అరుణ్ గుప్తా, మేడి విజయ్, కొల్లూరు శివ, కొంపల్లి శివ, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి పాలాభిషేకములు

**నార్కట్‌పల్లి, జులై 18 ప్రభాతవార్త**




రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫి పథకం అమలులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం మొదటి విడతలో బాగంగా లక్షరూపాయలవరకు ఉన్న రుణాలకు మాఫి చేస్తూ రైతుల ఖాతాలలో డబ్బులు నేరుగా జమచేయడం పట్ల రైతులు సంబరాలు జరుపుకున్నారు. మండలంలోని ఔరవాణి గ్రామంలో రైతులు, స్థానిక ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి తమ ఆనందోత్సాహాలను ప్రకటించారు.పథకం అమలులో ముఖ్యమంత్రికి సహాయ పడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,వేముల వీరేశంలకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో నాయకులు నడిగోటి శేఖర్, సింగం నరసింహ,ముక్కామల నాగరాజు, ముప్పిడి రవి, రూపాని రాములు, నడిగోటి అంజయ్య, ఎల్లయ్య, మాదగోని శ్రీను, జక్కలి గణేష్, శేఖర్, రఘు, నరసింహ చారి, శివ, జెలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు డిండిలో ఎమ్మెల్యే బాలునాయక్ పర్యటన

**డిండి,జూన్ 18,ప్రభాతవార్త**
రైతు రుణమాఫీ సంబరాలలో భాగంగా శుక్రవారం డిండి మండల నిర్వహించుకునే సంబరాలలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొంటారని, స్థానిక విత్తనోత్పత్తి క్షేత్రం నుండి బస్టాండ్ వరకు ఎద్దుల బండ్లతో, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహిస్తారని,అనంతరం అంగడి బజారులో రైతులతో నేరుగా నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించనున్నట్లు మండల కా ంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యుఐ నాయకులు,కార్యకర్తలు అభిమానులు, రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# రైతుల రుణమాఫీ పట్ల హర్షం



**సంస్థాన్‌నారాయణపురం, జూలై 18 ప్రభాతవార్త** సంస్థాన్‌నారాయణపురం మండల వ్యవసాయ శాఖ, సహకార శాఖల ఆధ్వర్యంలో రైతు వేదికల్లో బుధవారం సిఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌లో రైతు రుణమాఫీని ప్రారంభించి ప్రసంగించారు. సింగిల్‌విండో చైర్మన్ జక్కడి జంగారెడ్డి ఆధ్వర్యంలో మిఠాయిలు పంపిణీ చేసి వేడుకలను సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తహశీల్దార్ కృష్ణ, ఎంఎఓ ఉమ, ఎఇఓలు, రైతులు, మాజీ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

**నల్లగొండ అర్బన్, జూలై 18, ప్రభాతవార్త :**



రాష్ట్ర మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పెట్టిన రోజు సందర్భంగా గురువారం పట్టణంలోని వీటి కాలనీలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్, జడ్పీ మాజీ ఛైర్మన్ బండా నరేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మునుముందు ఉన్నత పదవులు అదిరోహించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్‌రావు, చిరుమర్తి లింగయ్య, నోముల భగత్, కార్యదర్శి నిరంజన్ వలి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్‌లు చీర పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్ట మల్లిఖార్జున రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ మందడి సైదిరెడ్డి పార్టీ సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, సింగం రామ్మోహన్, పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, పేర్ల అశోక్ మాజీ ఎంపిటిసి సందీప్ రెడ్డి, సునంద ఎడ్డి, మాజీ స్పంచ్ జంగయ్య, సతీష్, సుంకిరెడ్డి వెంకటరెడ్డి భారీ సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

### మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్



**కట్టంగూర్, జూలై 18,ప్రభాతవార్త** కట్టంగూర్ మండలశాఖ ఆధ్వర్యంలో 2024 -25 సంవత్సరం సభ్యత్వ క్యాంపెయిన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పూల రవీందర్ మాట్లాడుతూ ఎంతో కాలంగా ఆగిపోయిన ప్రమోషన్లు, బదిలీలు విజయవంతంగా ప్రభుత్వాన్ని ఒప్పించి దాదాపుగా 20000 పైచిలుకు పదోన్నతులు ఇప్పించడం జరిగిందని, అదేవిధంగా 40 వేల మంది ఉపాధ్యాయులకు బదిలీ ద్వారా స్థానచలన అవకాశం కల్పించామన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న కాలంలో ఉపాధ్యాయులకు రావలసినటువంటి పెండింగ్ డీఏలు నూతన పిఆర్సి ఏర్పాటు అదేవిధంగా సర్వీసు రూల్స్ వంటి పెండింగ్ సమస్యలను ప్రభుత్వాన్ని ఒప్పించి చేయించే బాధ్యతను పిఆర్‌టియు తీసుకుంటుందన్నారు. కాబట్టి అందరూ పిఆర్టియు సభ్యత్వాన్ని తీసుకొని సంఘాన్ని బలపరచవలసిందిగా ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, మండల అధ్యక్ష,కార్యదర్శులు నిమ్మనగోటి వెంకటరమణ, సట్టు గోపి, రాష్ట్ర బాధ్యులు అంబటి అంజయ్య,మిట్ట శ్రీనివాస్ రెడ్డి,రాధాకిషన్,చిన్ని శ్రీనివాస్,పంతంగి విట్టల్‌కుమార్, జిల్లా బాధ్యులు వెంకయ్య,మండల బాధ్యులు ధనంజయ, రామకోటి,సత్యనారాయణ,నరేష్, షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలి

నడిగూడెం,జూలై18,ప్రభాతవార్త :



మత్తు పదార్ధాల నిర్మూలనలో యువత భాగస్వామ్యం కావాలని, డ్రగ్స్, గంజాయికి అలవాటు పడి యువత జీవితాలను పాడుచేసుకోవద్దని ఎస్సై అజయ్‌కుమార్ అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో గురువారం డ్రగ్గ్ నిర్మూలనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్యానికి హానికరమైన పదార్ధాలను గుర్తించి వాటికి దూరంగా ఉండాలన్నారు. స్నేహితులు మత్తు పదార్ధాలకు దూరంగా ఉండేలా కృషి చేయాలన్నారు. విద్యాసంస్థల్లో యాంటి డ్రగ్స్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలను డ్రగ్స్ విషయంతో చైతన్యపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీహెచ్ వాణి, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

కోదాడ,జూలై18,ప్రభాతవార్త :



పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోదాడ ఎంవీఐ జిలాని, మై హోమ్ ఎస్టేట్ మేనేజర్ చెరుకు అశోక్‌లు అన్నారు. గురువారం మై హోమ్ ఎస్టేట్ యాజమాన్యం రవాణా శాఖ సంయుక్తంగా మై హోమ్ ఎస్టేట్‌లో వనమహోత్సవం కార్యక్రమంలో పాల్గొని అనంతరం మాట్లాడుతూ.. నాటిన ప్రతి మొక్కను చెట్టుగా ఎదిగేందుకు సంరక్షణ బాధ్యత తీసుకోవాలని వారు సూచించారు. ఈ సందర్భంగా 300 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ చెరుకు అశోక్, భాస్కర్, ముత్యాలు, విష్ణువర్ధన్ రావు, బాలు, ప్రవీణ్, పోలీసులు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమాచార హక్కు సంఘం కార్యదర్శిగా మహేష్ నియామకం

అనంతగిరి,జూలై18,ప్రభాతవార్త :



జై తెలంగాణ సమాచార హక్కు సంఘం అసోసియేషన్ ఆఫ్ జై భారత్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన గాద మహేష్‌ను గురువారం జాతీయ కమిటీ సభ్యులు డి.వెంకటేశ్వరరావు నియమించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. వ్యవస్థాపక అధ్యక్షులు బిహెచ్ సుమిత్రానందన్ ఆదేశాల మేరకు ఈ నియామకం జరిగినట్టుగా తెలిపారు. రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షురాలు డి.నాగరత్నం చేతుల మీదుగా మహేష్ నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ.. తెలంగాణలో ఈ ఆర్టిఐ 2005 చట్టంపై సమావేశం ఏర్పాటు చేసి త్వరలో అవగాహన సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కనకపుడి వెంకటేశ్వరరావు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు రాగనబోయిన సాయి పాల్గొన్నారు.

# గృహజ్యోతి,గృహలక్ష్మి పథకాలు సవరణలు చేసుకోండి....సబ్సిడీ బిల్లు పొందండి

-ఎంపిడివో ఎల్.చంద్రమౌళి

పెద్దఅడిశర్లపల్లి,జూలై18,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేడుతున్న ప్రజాపాలన కార్యక్రమం యందు గృహజ్యోతి,గృహలక్ష్మి పథకాలలో అర్హత కలిగి లబ్ది పొందన్ని దరఖాస్తుదారులు తిరిగి సవరణలు చేసుకున్నే అవకాశం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యలయంలోని ప్రజాపాలన సేవా కేంద్రంలో ప్రజలు దరఖాస్తు చేసుకోగలరని ఎంపిడివో ఎల్.చంద్రమౌళి గురువారం నాడు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పిఏపల్లి మండలంలో ఉన్న 31 గ్రామపంచాయతీలో ప్రజాపాలన కార్యక్రమంలో జనవరి మాసంలో వచ్చిన దరఖాస్తులు స్వీకరించి మండల కేంద్రంలో ఆన్‌లైన్‌లో నమోదు చేశాము, ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసే సమయంలో కొంతమంది దరఖాస్తు దారులో గృహజ్యోతి,గృహలక్ష్మి పథకాలలో తప్పులు పడి సబ్సిడి రానివారు మండల కేంద్రంలోని కార్యలయంలో సవరణలకు అవకాశం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు, దరఖాస్తు దారులు గృహజ్యోతి, గృహలక్ష్మి పథకాలకు తీసుకొని రావలసిన జీరాక్స్ పత్రాలు 1.ప్రజా పాలన దరఖాస్తు రసీదు,2.రేషన్ కార్డు,3.ఆధార్‌కార్డు,4,చివరినెల కరెంట్ బిల్లు,5.ఎల్‌పిజీ నెంబర్ ఉన్న గ్యాస్ పాసు పుస్తకం,గ్యాస్ బాండు పేపర్‌లు వీటితో పాటు మొబైల్ ఫోన్‌ను తీసుకొని ప్రజాపాలన సేవా కేంద్రంలో సరి చేసుకోగలరని ఆయన కోరారు,

## ఆర్ఎంపీ వైద్యులను గౌరవించిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

: ఉట్కూరి వేమన్ రెడ్డి

కొండమల్లేపల్లి, జూలై 18 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యులను దృష్టిలో పెట్టుకొని సమావేశంలో చర్చించడం హర్షణీయమని ప్రముఖ ఆర్ఎంపీ వైద్యులు డా.ఉటూ ్కరి వేమన్ రెడ్డి అన్నారు. అంతేకాకుండా నాటి నుండి నేటి వరకు గ్రామీణ ప్రాంతాలలో వైద్య సేవలు అందిస్తున్న గ్రామీణ వైద్యులను గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం గుర్తించి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసిందని అనంతరం వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం పక్కన పెట్టడంతో గత పది సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఆర్ఎంపీ, పీఎంపీలను గుర్తించి శిక్షణ ఇవ్వాల్సిందిగా సంబంధించిన అధికారు లకు గుర్తు చేయడం శుభ పరిణామం అన్నారు. శిక్షణానంతరం సర్టిఫికేట్లు ఇవ్వాల్సిందిగా అధికారులను కోరడంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆర్ఎంపీ, పీఎంపీలకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి అర్హులైన వారికి సర్టిఫికేట్లు ఇస్తే మారుమూల గ్రామాలలో పేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తామని మాసేవలను ప్రభుత్వం గుర్తించి గౌరవించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## రైతువేధికలో రైతు రుణమాఫీ సంబరాలు

పెద్దఅడిశర్లపల్లి,జూలై18,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏంతో ప్రతిష్టాత్మకంగా చేడుతున్న రుణమాఫీలో భాగంగా ప్రభుత్వం గురువారం నాడు రూ1లక్షల రుణమాఫీకి చర్యలు తీసుకోవడంపై మండల వ్యాప్తంగా రైతులందరు హర్షం వ్యక్తం చేశారు,ఈసందర్భంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఉమ్మడి పిఏపల్లి మండలంలోని అంగడిపేట స్టేజీ యందు రైతువేధిక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యమంత్రి సందేశాని ్న వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు, ప్రజాప్రతినిధులతో వీక్షించినట్లు మండల వ్యవసాయ అధికారి రావుల పాండు తెలిపారు,ముఖ్యమంత్రి సందేశం అనంతరం రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు రైతు వేధికలో ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగింది,ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చైర్మన్ తేరా మణిపాల్‌రెడ్డి, గుడిపల్లి బ్యాంక్ మేనేజర్ విజయ్‌కుమార్, పిఏసీఎస్ సెక్రటరీ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎఈఓలు జ్యోతి, రాకేష్, జగన్,సౌమ్య,రైతులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ సంబరాలు

**మర్రిగూడ,18జులై,ప్రభాతవార్త:** మర్రిగూడ మండల కేంద్రలోని రైతు వేదిక భవనంలో గురువారం సిఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు రుణమాఫీ కార్యక్రమాలను అధికారులు ,నాయకులు రైతులతో కలిసి వీక్షించారు.ఈ సందర్భంగా సంబరాలు నిర్వహించి స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఏవో హేమలత, ఏఈవో విజయ్‌కుమార్, శ్రీలత, పావని, సుజాత, ధరణి,జ్యోతి, ప్రియాంక, ఎస్‌బిఐ బ్యాంక్ మర్రిగూడ బ్రాంచ్ మేనేజర్ వీరాంజనేయులు, యూనియన్ బ్యాంకు శివన్నగూడెం బ్రాంచ్ మేనేజర్ సురేందర్‌బాబు,పిఏసిఎస్ చైర్మన్ యాదయ్య, ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్ నరసింహా, ప్రజా ప్రతినిధులు,మండల రైతులు,తదితరులు పాల్గొన్నారు.



## పథకాల లబ్ది పొందనివారు సంబందిత ధ్రువపత్రాలు అందజేయాలి

మర్రిగూడ,18జులై,ప్రభాతవార్త:

ప్రజా పాలన కార్యక్రమంలో గృహజ్యోతి పథకం ఉచిత విద్యుత్,గ్యాస్ సబ్సిడికి ధరఖాస్తు చేసుకొని అర్హత కలిగి ఉండి లబ్ది పొందనవారు ఆధార్,రేషన్‌కార్డులతో పాటు గ్యాస్,కరెంటుకు సంబందించి పత్రాలు ,ప్రజా పాలన రసీదుతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా పాలన సేవా కేంద్రంలో నమోదు చేయించుకోవాలని ఎంపిడివో జిసి మున్నయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

మర్రిగూడ,18జులై,ప్రభాతవార్త:

రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మర్రిగూడ గ్రామంలో రాజీవ్‌గాంధీ విగ్రహం మర్రిగూడ కాంగ్రెస్ కార్యకర్తలు ,ముఖ్య నాయకులు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మర్రిగూడ మాజి సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్,మాజి ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, పల్లె మల్లేష్, సింగిల్ విండో డైరెక్టర్ పగడాల లింగయ్య ,ఈద రాములు, కుకుడపు ముత్యాలు గౌడ్, ఎలిమినేటి సత్తిరెడ్డి ,పొనుగుంటి శేఖర్,సిల్వర్ చంద్రయ్య, పగడాల పెద్ద అంజయ్య, ఎడ్ల ముత్తయ్య,గ్యార యాదయ్య, పగడాల యాదయ్య, ఎండి సర్వద్దిన్,ఎండి షాప్, చిలువేరు వెంకటయ్య, సాట వెంకటయ్య ఒంపు యాదయ్య, పోలెపల్లి శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,ముఖ్య నాయకులు,రైతులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్ధాలకు బానిసలు కావొద్దు

– సిఐ చరమందరాజు

నేరేడుచర్ల జూలై 18 ప్రభాతవార్త

యువతీ యువకులు మత్తు పదార్ధాలకు బానిసలు కావొద్దని హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు అన్నారు. గురువారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోవిద్యార్థినీ విద్యార్థులకు మత్తు పదార్ధాలు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలపై ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చాలా మంది యువత చిన్న వయసులోనే గంజాయి, మద్యంకు బానిసై తమ ఉజ్వల భవిష్యత్‌ను ఆగం చేసుకుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ చిన్నారులపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్, కళాశాల ప్రిన్సిపల్ గుడిపాటి లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# రైతు రుణమాఫీ చారిత్రాత్మకమైన నిర్ణయం

రామన్నపేట, జూలై18 ప్రభాతవార్త

కాంగ్రేస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు రుణమాఫీ దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయమని సింగిల్‌విండో చైర్మన్ నంధ్యాల భిక్షంరెడ్డి, జిల్లా కాంగ్రేస్ నాయకులు గంగుల రాజిరెడ్డిలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీ పథకం అమలులో భాగంగా గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులను మభ్యపెట్టడం చేయకుండా కాంగ్రేస్ జాతీయ అద్యక్షులు రాహూల్‌గాంధీ రాష్ట్ర రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఆ పథకాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. తొలి విడతలో భాగంగా అర్హులైన ప్రతీ రైతకూ లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరుగనున్నట్లు, నెలాఖరులోగా లక్షన్నర రూపాయలు మాఫీ జరుగనున్నట్లు, అలాగే ఆగస్టు 15వరకు పూర్తిగా ఇచ్చిన హామీ ప్రకారం రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ పథకం అమలు తీరుపై జాతీయ స్ధాయిలో నేడు చర్చ జరుగుతుందన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్ధానిక ఎమ్మెల్యే వేముల వీరేశంల ప్లెక్సీలకు రైతులు పాలాభిషేకం చేశారు. ఈ



కార్యక్రమంలో తహసీల్దారు లాల్‌బహదూర్, నాయకులు పున్న జగన్మోహన్, తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, జినుకల ప్రభాకర్, వనం చంద్రశేఖర్, పూస బానర్సింహ, గుత్తా నర్సిరెడ్డి, రామిని రమేష్, ఎం.డి అక్రం, ఎం.డి జమీరుద్దీన్, ఎం.డి మన్సూర్‌అలీ, బర్ల స్వామి, బత్తుల కృష్ణ పాల్గొన్నారు.

## రేషన్ కార్డులు ఇవ్వాలి సిపిఐ డిమాండ్

చిట్యాల, జులై 18, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్.శ్రవణ్‌కుమార్ డిమాండ్ చేశారు. పార్టీ చిట్యాల పట్టణ శాఖ కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ గత రెండు దశాబ్దాల నుండి రేషన్ కార్డులు ఇవ్వకపోవడం మూలంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చిట్యాల పట్టణంలో నిర్మించిన రెండు పడక గదుల ఇళ్ళను పేద ప్రజలకు పంపిణీ చేయాలని ఆయన కోరారు. చిట్యాల పట్టణంలో పోతరాజు కుంటను ఆక్రమణ నుండి కాపాడి, కుంటను మరమ్మతులు చేపట్టాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు మండల కార్యదర్శి ఎం. అక్బర్ పట్టణ కార్యదర్శి ఎస్‌కె.షరీఫ్, పట్టణ నాయకులు బొలుగూరి లింగయ్య, దామనూరు అంజయ్య, గుండాల సత్తయ్య, బాల్‌రెడ్డి, రావుల వెంకన్నలు పాల్గొన్నారు.

## ఉమ్మడి సర్వీస్ స్కూల్ సాధించడానికి పిఆర్‌టియు కృషి

చిట్యాల, జులై 18, ప్రభాతవార్త:




ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించడానికి పిఆర్‌టియుటిఎస్ కృషి చేస్తుందని మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ అన్నారు. గురువారం స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాలలో పిఆర్‌టియు టిఎస్‌సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. బిఈడి చేసిన వారిని ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్లుగా ప్రమోషన్ కొరకు, లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలో నింపడానికి ఉమ్మడి సర్వీసులు సాధించడానికి సంఘం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, సంఘం మండల అధ్యక్షులు కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోలి స్లీవమ్మ, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జానారెడ్డి, బసిరెడ్డి రవీందం రెడ్డి, అంబటి సత్తయ్య, సుధాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కిరణ్‌కుమార్, అశోక రెడ్డి, కృష్ణ, సైదులు, నాగరాజు, శ్రీనివాస్, శ్రీధర్, తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

కేతేపలి, జులై 18, ప్రభాతవార్త:




తేది 28.12.2023 నుండి 06.1.2024 వరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం నందు గృహజ్యోతి పథకము ఉచిత విద్యుత్ 200 యూనిట్ల కొరకు మరియు మహాలక్ష్మి పథకము గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు అర్హత కలిగి ఉండి మంజూరి కాని వాళ్ళు దిగువ తెలిపిన జీరాక్స్ పేపర్లు తీసుకొని మండల ప్రజా పరిషత్ కార్యాలయము కేతేపల్లి యందు నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవ కేంద్రము యందు మంజూరి కొరకు ఎడిట్ చేయించుకోవాలని తెలియజేశారు. గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ మంజూరొ కొరకు కావలసిన జీరాక్స్ పేపర్లు ప్రజాపాలన దరఖాస్తు రశీదు, రేషన్‌కార్డుకు అనుసంధానం చేసిన ఆదార్ కార్డు, రేషన్ కార్డు, చివరి నెల కరెంట్ బిల్లు, మహాలక్ష్మి పథకం గ్యాస్ రూ. 500 సబ్సిడీ మంజూరి కొరకు కావాల్సిన జీరాక్స్ పేపర్లు ప్రజాపాలన దరఖాస్తు రశీదు, రేషన్‌కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు ఎల్‌పిజి ఐడి నెంబర్ ఉన్న గ్యాస్ పాసుపుస్తకము జీరాక్స్ పైన తెలిపిన వివరములతో పాటు దరఖాస్తు చేసుకున్న వారి మొబైల్ తీసుకురావాలలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, కేతేపల్లి ఎంపిడివో బి. శ్రీనివాస్‌రావు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**చిట్యాల రూరల్, జులై 18,ప్రభాతవార్త:** నకిరేకల్ నియోజకవర్గం పరిధిలోని అన్నీ గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో రూ. 5లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు గురువారం మౌలిక వసతుల కల్పనకు అధిక నిధులు కేటాయిస్తానన్నారు. ఈ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినరసింహ, సింగిల్‌విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి మాజీ సర్పంచి అంతటి వెంకటేష్‌గౌడ్, సింగిల్‌విండో డైరక్టర్ పిశాటి భీష్మారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, నాయకులు గంట్ల రవి, పొట్లపల్లి సురేష్, నూతి వెంకటేష్, బట్టు అయిలేష్, నూతి తిరుమలేష్, ఈరటి మహేష్, మైల మల్లేష్, లింగస్వామి, సైదులు, శ్రీను, కుషల్ కుమార్‌రెడ్డి, శ్రీకాంత్,రాజ్ తదితరులు పాల్గొన్నారు.



## పేదింటి బిడ్డకు తన అండదండతో వైద్యం చేసిన డా. ఎఎస్ గౌడ్

కేతేపల్లి, జులై 18, ప్రభాతవార్త:



చెరుకుపల్లి గ్రామానికి చెందిన మాచర్ల సైదులుకు వారం రోజుల క్రితం బైక్‌యాక్సిడెంట్ కావడంతో దౌడ విరిగిపోయింది. ఎల్‌బి నగర్‌లోని పవన్ సాయి హాస్పిటల్‌లో నాలుగు లక్షల రూపాయలు అవుతాయని డాక్టర్‌లు చెప్పడంతో తనను సంప్రదించగా వాట్సప్ స్టేటస్ ద్వారా వాట్సప్ గ్రూప్ ద్వారా 42వేలతోపాటు ఒక హెల్మెంట్ వాళ్ళకి ఇవ్వడం జరిగింది. దీనికి సహకరించిన బోస్కో బుచ్చిరాములు, పెద్ద బోస్కో నాగార్జున, మర్రి చరణ్, పిడమర్తి వెంకటేష్, పుట్ట వెంకటేష్, ఉప్పలపాడు ఎడవల్లి రవి, నేమికల్,మర్రి శ్రీను, గుర్రం కోటేష్, పోకల విజయ్, వీళ్ళందరికీ నా తరపున వాళ్ళ కుటుంబం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## లక్షలోపు రుణాలు మాఫీ ప్రారంభం

కేతేపల్లి, జులై 18, ప్రభాతవార్త:



తేది 18.07.2024న మధ్యాహ్నం 4 గంటలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిచే నేరుగా రుణమాఫీ లాంచనంగా ప్రారంభము చేయటం జరిగింది. కేతేపల్లి మండల కేంద్రంలో ఉన్న రైతు వేదిక ద్వారా మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఈ కార్యక్రమాన్ని వీక్షించటం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యమంత్రి రైతులను రుణవిముక్తులను చేయటం కోసం తెలంగాణ ప్రభుత్వం మొదటి విడతగా లక్షలోపు రుణాలను గురువారం మాఫీ చేయటం జరిగిందని తెలిపారు. కేతేపల్లి మండల పరిధిలో లక్షలోపు రుణం ఉన్న రైతులు 2266 మంది ఉన్నారు. ఇట్టి కార్యక్రమంలో కేతేపల్లి మండల వ్యవసాయ అధికారి పురుషోత్తం, ఎంపిడివో శ్రీనివాస్‌రావు, విద్యుత్‌శాఖ ఏఈ గబ్రియేల్,వ్యవసాయ విస్తరణ అధికారులు, వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతు సోదరులు, మీడియా మిత్రులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**చిట్యాల, జులై 18, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరుగ్యారెంటీల పథకంలో భాగంగా గత సంవత్సరం డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు నిర్వహించిన ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని గృహజ్యోతి, మహాలక్ష్మి పథకం మంజూరు కానటువంటి వారు చిట్యాల ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ ద్వారా సవరించుకోవాలని తద్వారా వారికి పథకం మంజూరు అవుతుందని ఎంపిడివో జయలక్ష్మి తెలిపారు. గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు పొందడానికి ప్రజా పాలన దరఖాస్తు రశీదు, రేషన్‌కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు చివరి నెల కరెంటు బిల్లు తీసుకురావాలని మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ సిలిండర్ 500కు మంజూరు కోసం ప్రజా పాలన దరఖాస్తు రశీదు, రేషన్‌కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్‌కార్డు, రేషన్ కార్డు గ్యాస్ ఐడి నెంబర్ ఉన్న పాస్‌పుస్తకం జీరాక్స్ తీసుకొని, ప్రజాపాలన దరఖాస్తు సమయంలో నమోదు చేసిన సెల్‌ని తీసుకురావాలని సెల్‌ఫోన్ నెంబర్‌కి ఓటిపి నెంబర్ ద్వారా పథకం మంజూరు కోసం సరి చేస్తామని ఆమె తెలిపారు. అర్హులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# తెలంగాణ రాష్ట్రం దేశానికే మోడల్

భువనగిరి/వలిగొండ, ప్రభాతవార్త:



రెండు లక్షల రైతు రుణమాఫీతో తెలంగాణ రాష్ట్రం దేశానికే మోడల్గా నిలిచిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. 2 లక్ష రైతు రుణమాఫీ కార్యక్రమంలో భాగంగా మొదటి విడత రుణ మాఫీ కింద రూ.లక్ష వరకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని 577 రైతు వేదికల ద్వారా రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న కార్యక్రమాలలో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం ద్వారా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రజాప్రతినిధులు, ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రం రైతు వేదిక ద్వారా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. నేడు పండగ వాతావరణం కనిపిస్తున్నదని, రైతులందరూ ర్యాలీలు, సమావేశాల ద్వారా తమ సంతోషం ప్రకటిస్తున్నారని అన్నారు. రైతాంగానికి ఎలాంటి అనుమానం లేకుండా పాస్ బుక్‌తోనే రుణమాఫీ అని ముఖ్యమంత్రి తేటతెల్లం చేశారని తెలిపారు. జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి సందేహాలు వచ్చినా వ్యవసాయ అధికారులు నివృత్తి చేస్తారని, ఇందుకోసం ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ 08685293312 ఏర్పాటు చేశామని, రైతులు వినియోగించుకోవాలని కోరారు.

# ఆశాడి ఉత్సవాలకు బయలుదేరిన రాజాపేట బృందం

రాజాపేట ప్రభాతవార్త:

మార్కుక్ ఆశ్రమంలో జరుగుతున్న ఆశాడి ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం రాజాపేట శాఖ బృందం అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో మొదటగా పూజలు నిర్వహించి రాజాపేటలో ప్రదర్శనగా భజన పాటలు పాడుతూ అనంతరం ప్రత్యేక వాహనాలలో మర్కుకుక్ ఆశ్రమానికి వెళ్లి ఆలయ దర్శనం అనంతరం భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గత కొన్ని





సంవత్సరాలుగా వస్తున్న చాట్ల భోజనం వడ్డెన చేసి సేవ చేసిన అనంతరం భోజన ప్రసాదాన్ని స్వీకరించారు. ఉపవాస దీక్షలను విరమించారు. అదరాసుపల్లి శ్రీధర్ శర్మ ఆధ్వర్యంలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు సారథ్యంలో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆడెపు శేఖర్, బిరు శ్రీను, బల్ల దామోదర్, రాజాపేట మఠం ఆలయ అర్చక స్వాములు రామేశ్వర్ దాస్ మహంత్, బెజుగం శ్రీనివాసులు, డాక్టర్ చిన్నం చంద్రశేఖర్, బుడమ సత్యనారాయణ, చామకూర భద్రప్ప, ఉపేందర్, రాపోలు రామచంద్రారెడ్డి, బిర్రు సుదర్శన్, నమిల బాలకృషన్, మార్త జగదీశ్వర్, నాల్ల శేఖర్, ఉప్పల రమేష్, ఎక్కలదేవి సోమరాజు, పార్వతి నంగునూరు జగదాంబ, బిర్రు లక్ష్మి, బల్ల వరలక్ష్మి, కటకం ప్రణశి, వేముల మేఘమాల, బిర్రు అమృత, ఆడెపు కవిత, పరమేశ్వరి, బేబీ, చామకూర అరుణ, జయశ్రీ, పబ్బోజు శ్రీగిరి తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ,డ్రగ్స్ రహిత సమాజంకోసం యువత ముందుకు రావాలి

### మత్తుపదార్థాలు విక్రయించినా,సేవించినా కఠిన శిక్ష

### ..ఎస్ఐ రవీందర్

పెన్‌పహాడ్,18జులై,ప్రభాతవార్త:

గంజాయి రహిత సమాజమే లక్ష్యంగా విద్యార్థులు,యువత ముందుకు వచ్చి ఆ దిశగా కృషి చేయాలని ఎస్ఐ పెరిక రవీందర్ కోరారు.గురువారం మదాకద్రవ్యాల నియంత్రణపై అవగాన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ మత్తు పదార్థాలైన గంజాయి,డ్రగ్స్ వంటివి వినియోగించినా,విక్రయించినా కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు.మత్తుపదార్థాల వినియోగంవల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.డ్రగ్స్,గంజాయి వంటివి వినియోగం ,రవాణాపై ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల కమ్యూనిటీ సోషల్ మొమలైజర్ ఒగునగ సోమన్న,హెడ్ కానిస్టేబుల్ మురళీధర్‌రెడ్డి, పోలీస్



సిబ్బంది వెంకటనారాయణ, రవి నాయక్; రామాంజ నేయులు, ప్రవీణ్,సాయి,నగేష్,ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య,రాములు,రవికుమార్,పవిత్ర,పద్మ,సంధ్యారాణి,రాజ్యలక్ష్మి, నాగమణి, విజయకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతన్నకి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

తుర్కపల్లి ప్రభాతవార్త:




ప్రజాపాలనలో రైతన్నకు ఇచ్చిన మాట కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో రైతు రుణమాఫీ సందర్భంగా రైతు వేదికలో రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తుర్కపల్లి చౌరస్తా నుండి రైతు వేదిక వరకు వందలాది మంది రైతులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఆత్మ గౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ అమలు చేస్తుందని అన్నారు. రైతు రుణమాఫీని పండుగ వాతావరణంలో నిర్వహించాలనుకున్నట్లు తెలిపారు. రైతులకు రుణమాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, మండల స్పెషల్ ఆఫీసర్ గుర్రం సురేష్, ఏడిఏ పద్మావతి, తహసిల్దార్ దేశ నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఏవో దుర్గేశ్వరి, నాయకులు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, ఎలుగల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన మొహర్రం వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 18 ప్రభాతవార్త




మొహర్రం పీర్ల పండుగ సందర్భంగా హుజూర్‌నగర్ పట్టణంలోని పీర్ల చావిడి వద్ద 10 రోజులపాటు నిర్వహించిన పీర్ల ఉత్సవాల ముగింపు కార్యక్రమం బుధవారం అర్ధరాత్రితో ముగిశాయి. పట్టణంలోని భక్తులు, ముజావర్లు పీర్లు అగ్నిగుండం చుట్టూ అసైదుల నినాదాలతో ప్రదక్షిణలు చేసి అగ్ని గుండాన్ని మూసివేశారు.అలాగే పీర్ల వద్ద ప్రత్యేక ప్రార్ధనలు చేసి పీర్లను ఊరేగింపుగా మేళతాళాలతో తీసుకు వెళ్లి పీర్ల బావిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ముజావర్ షేక్ సైదామాట్లాడుతూ 10 రోజులపాటు పీర్లను పట్టణం చుట్టూ అన్ని వీధుల్లో ధూపం వేస్తూ ఊరేగించడంతో గ్రామం సుభిక్షంగా ఉంటుందన్న నమ్మకం ఉండటంతో కులమతాలకతీతంగా పీర్ల పండుగను నిర్వహించడం జరుగుతుందని, తమ తాత ముత్తాతల ఆశీస్సులతో వారి అడుగు జాడలలో నడుస్తూ ఎలాంటి నిధులు లేకున్నాపండుగను అంగరంగ వైభవంగా ప్రతి ఏడాదిలాగానే ఈ ఏడాది కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించామన్నారు. మొహర్రం పీర్ల పండుగ కార్యక్రమంలో పాల్గొని మొక్కులు తీర్చుకొని పండగను విజయవంతం చేసిన భక్తులకు, వివిద కుల సంఘాల నాయకులకు, ప్రజలకు, ముస్లిం పెద్దలకు, పోలీస్, మున్సిపల్, వివిధ శాఖల సిబ్బందికి, పత్రికా విలేకరులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముజావర్లు షేక్ నాగుల్‌మీరా, మొయిన్, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# దిర్శించర్ల రైతు వేదికలో రుణమాఫీ సంబరాలు

### - రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించిన రైతులు

నేరేడుచర్ల జూలై 18 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ఆరు గా ్యరంటీల హామీలో భాగంగా గురువారం రూ.2 లక్షల రుణమాఫీ నిధుల విడుదల సందర్భంగా నేరేడుచర్ల మండలం దిర్శించర్లరైతు వేదికలో రుణమాఫీ సంబరాలను నిర్వహించారు. ముఖ్యమ ంత్రి రేవంత్‌రెడ్డి నేరుగా రుణమాఫీని ప్రారంభించి లబ్దిదారులతో ముఖాముఖి మాట్లాడటం, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ప్రసంగాలను ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు, ప్రజాప్రతి నిధులు, అధికారులు వీక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, కౌన్సిలర్లు కొణతం చినవెంకటరెడ్డి, రణపంగ నాగయ్య, మార్కెట్ కమిటీవైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, తహసిల్దార్ సురగి సైదులు, మండల ప్రత్యేక అధికారి మోహన్‌బాబు, ఎండివో సోమసుందర్‌రెడ్డి, మండల వ్యవసాయాధికారి జావేద్, ట్రాన్స్‌కో ఏఈ పందిరి శ్రీనివాస్, మాజీ జడ్పీటిసి రాపోలు నర్సయ్య, చిల్లేపల్లి, పెంచికల్‌దిన్నె సహకార సంఘం చైర్మన్లు మలిగిరెడ్డి వెంకటరమణారెడ్డి, శాఖమూరి శ్రీకాంత్, వ్యవసాయ విస్తరణ అధికారులు అన్వేష్, నాగరాజు, నిర్మల, స్నేహ, గ్రామ కార్యదర్శి రమ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట రామారావు, మోదాల వెంకట సైదులు, చింతమల్ల సైదులు, పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.



# లక్ష రుణమాఫీతో సంబురాల్లో రైతులు

చింతపల్లి,18జులై,ప్రభాతవార్త:

లక్ష రూపాయల రుణమాఫీ పొందిన రైతులు రాష్ట్ర వ్యాప్తంగా సంబురాలు జరుపుకుంటున్నారు.సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకాలు జరుపుకుంటున్నారు.రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ నేతలు అన్ని రైతు వేదికల వద్ద సంబరాలు,ట్రాక్టర ర్యాలీలు నిర్వహిస్తున్నారు.బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకుంటున్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికవద్ద మండల వ్యవసాయ అధికారిణి శ్రావణ కుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి కార్యక్రమంలో రైతులు భారీ ఎత్తున తరలివచ్చి బాణాసంచా కాల్చి ర్యాలీలు నిర్వహించారు.గత ప్రభుత్వం 10ఏళ్ల పాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని పలువురు ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి మొదటి విడతగా లక్ష రూపాయలలోపు రుణమాఫీకి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య ఎరుకల వెంకటయ్యగౌడ్, సంజీవరెడ్డి,రవీంద్రగౌడ్, నర్సిరెడ్డి,



ఉజ్జిని నరేందర్‌రావు, గోవింద రవి, నేరటి వెంకటయ్య, దాసరి రాజు, కృష్ణారెడ్డి, గుండెబోయిన శ్రీశైలం,వారాల రామచంద్రం ,పూల్ సింగ్, మధు, మండల వ్యవసాయ విస్తరణ అధికారలు , పిఏసిఎస్ సిబ్బంది, రైతులు, వివిద పార్టీల నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన ధరఖాస్తులు మొత్తం 4150

..ధరఖాస్తుల ఆన్‌లైన్ పూర్తి

**చండూరు,18జులై,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీ పరిధిలో ప్రజా పానల ఆరు గ్యారెంటీలకు సంబందించి మొత్తం 4150 ధరఖాస్తులు రాగా అట్టి ధరఖాస్తులను ప్రజా పాలన వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. ఆన్‌లైన్ చేసిన ధరఖాస్తులలో కొందరికి గృహజ్యోతికి ,గ్యాస్‌కి సంబందించి రానివారు మరల మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రం నుందు ధరఖాస్తు చేసుకున్నారు. ఇందులో గృహజ్యోతికి సంబందించి 252,గ్యాస్‌కు సంబందించి 16 ధరఖాస్తులను సవరణ చేసినట్లు తెలిపారు.గృహజ్యోతి, గ్యాస్‌కు సంబందించి పథకాలలో ఇంకా ఎవరికైనా సబ్సిడీ రానట్లయితే మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రంనుందు ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## ప్రజా పాలన ధరఖాస్తు సవరణ

చింతపల్లి,18జులై,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా సేకరించిన ధరఖాస్తుల్లో ఏమైనా సవరనలు చేయాలనుకున్న ధరఖాస్తుదారులు ప్రజాపాలన సేవా కేంద్రాల ద్వారా చేసుకోవచ్చని ఎంపిడివో సుజాత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల ప్రజా పరిషత్ కార్యాలయాల్లో ప్రజాపాలన సేవా కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. గృహజ్యోతి,మహాలక్ష్మి పథకాలకు సంబందించి ఆధార్,రేషన్‌కార్డు జీరాక్స్‌లు, సిలిండర్ వివరాలు రసీదు,విద్యుత్ బిల్లులు సమర్పించి ప్రజాపాలన ధరఖాస్తులలో సవరణ చేసుకోవచ్చని తెలిపారు.

## బాల్య స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నార్కట్‌పల్లి, జులై 18 ప్రభాతవార్త

ఇటీవలి గుండె పోటుతో మృతి చెందిన తమ బాల్య స్నేహితుని కుటుంబానికి అండగగా నిలిచి ఆర్థిక సహాయాన్ని అందజేసి భవిష్యత్తుతో కూడా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు స్నేహితులు.మండలంలోని మాంద్ర గ్రామానికి చెందిన నంగ రాజు ఇటీవలి గుండెపోటుతో మృతి చెందారు.వారి కుటుంబాన్ని అన్ని విధాఉలగా ఆదుకుంటామని భరోసా ఇస్తూ వారు తమ వంతు సహకారంగా రూ.90,000/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు రాజు బాల్య మిత్రులు.వారి సహయానికి రాజు భార్య మరియు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో బాల్య మిత్రులు అల్దాస్ మహేశ్, సురేష్, మచ్చగిరి, మల్లేష్, సాయిరాం, పరశురామ్, అశోక్, రమేష్, రాములు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన సేవాకేంద్రంలో నమోదు చేసుకోవాలి

ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు



**కట్టంగూర్, జూలై 18,ప్రభాతవార్త** గృహజ్యోతి పథకము కింద ఉచిత విద్యుత్తు 200 యూనిట్ల కొరకు, మహాలక్ష్మి పథకము, గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు అర్హత కలిగి ఉండి మంజూరు కాని వాళ్లు తగు జిరాక్స్ పేపర్లు తీసుకొని ఎంపిడిఓ కార్యాలయం నందు నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవ కేంద్రము యందు మంజూరు కొరకు ఎడిట్ చేయించుకోవాలని కట్టంగూర్ ఎంపిడిఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌రావు పేర్కొన్నారు. ఈమేరకు గురువారం విలేకరులతో మాట్లాడుతూ గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు మంజూరి కొరకు ప్రజా పాలన దరఖాస్తు రసీదు,రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్‌కార్డు,రేషన్‌కార్డు, చివరి నెల కరెంట్ బిల్లు తీసుకురావాలని, అదేవిధంగా మహాలక్ష్మి పథకం గ్యాస్ రూ.500 సబ్సిడీ మంజూరు కొరకు ప్రజా పాలన దరఖాస్తు రసీదు, రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, యల్‌పిజి ఐడి నెంబర్ ఉన్న గ్యాస్ పాస్‌బుక్ జీరాక్స్ప్రతిని తీసుకురావాలన్నారు. పైన పేర్కొన్న వివరములతో పాటు దరఖాస్తు చేసుకున్న వారి మొబైల్ తీసుకురావాలని, అదేమొబైల్ కు ఓటిపి వస్తుందని, అట్టి ఓటిపి నంబర్ ద్వారా ప్రజాపాలన పోర్టల్ యందు దరఖాస్తు చేసుకున్న పథకం మంజూరీ కొరకు వివరములు ఎడిట్ చేసి అప్లోడ్ చేయబడుతుందని ఎంపిడిఓ వివరించారు.

## రుణమాఫీపై కాంగ్రెస్ నేతల క్షీరాభిషేకం

కట్టంగూర్, జూలై 18,ప్రభాతవార్త



వరంగల్ డిక్లరేషన్‌లో భాగంగా రాహుల్ గాంధీ రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీ చేయడానికి హర్షిస్తూ కట్టంగూరు మండల కేంద్రంలో సిఎం రేవంత్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఫ్లెక్సీకి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటిసి మాద యాదగిరి, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్‌లు మాట్లాడుతూ కా ంగ్రెస్‌పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీమేరకు రుణమాఫీని చేసిందని, ఇది చారిత్రక విజయమన్నారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపిలు రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, కొండ లింగస్వామి, పుట్టా నర్సింహారెడ్డి, పెద్ది యాదగిరి, వల్లపు శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డిపల్లి వీరస్వామి, గట్టిగొర్ల సత్తయ్య, ముక్కాముల శేఖర్, మర్రి రాజరత్నంలతోపాటు పెద్దఎత్తున కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని చిత్రపటానికి పాలాభిషేకంచేశారు.

## మునుగోడు వార్త

## గ్రామాల్లో ఆర్ఎంపిలే కీలక పాత్ర

చందంపేట,18జులై,ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్ఎంపి,పిఎంపిలకు ట్రయినింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇచ్చేందుకు హామీ ఇవ్వడంతో చందంపేట మండలంలో ఉమ్మడి చందంపేట మండల సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు గురువారం సిఎంతోపాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,ఎంపి కుందూరు రఘువీర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ చిత్రపటానికి పోలేపల్లి ఎక్స్ రోడ్డు వద్ద పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు పెద్దయ్యయాదవ్, సోమని శంకర్,వేణుగోపాల్, యల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీరాములు, యల్లయ్య, జనార్థన్,రవి,గిరి,వెంకటేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యాసమహర్షి పురస్కారాలకు చండూరు వాసుల ఎంపిక

చండూరు,18జులై,ప్రభాతవార్త:





చండూరు పట్టణానికి చెందిన ఇద్దరు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు మద్దోజు వెంకట సుధీర్ బాబు ,డాక్టర్ ఇడికుడ సచ్చినాదంలు వ్యాసమహర్షి పురస్కారాలకు ఎంపికయ్యారు. పురస్కారాల వివరాలను హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ అధ్యక్షులు దేగల మహేష్ ,తెలంగాణ ప్రాంత అధ్యక్షులు రాఘవేంద్ర చారిలు సంయుక్తంగా ప్రకటించారు. వీరిద్దరికి ఈ నెల 21న టిజివి కళా క్షేత్రం కర్నూలులో వ్యాసమహర్షి జయంతిని పురస్కరించుకుని జరిగే జాతీయస్థాయి కార్యక్రమంలో పురస్కా రాలను అంద జేయనున్నారు. సుధీర్‌బాబు చండూరు ఉన్నత పాఠశాలలో, అంగడిపేట గ్రామానికి చెందిన డాక్టర్ సచ్చిదానందం హైద్రాబాద్‌లో తెలుగు సహాయో పాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్నారు.ఉత్తమ ఉపాధ్యా యులుగా విద్యారంంలో వీరు చేసిన తెలుగు భాషా సేవలకు జాతీయవాద, ధార్మిక సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాలను అందుకోనున్నారు.

## ఐటిఐలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

డిండి, జూలై 18,ప్రభాతవార్త

ప్రభుత్వ ఐటిఐ డిండిలో కోప, డ్రాట్స్ మెన్ సివిల్, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, స్టెనోగ్రఫీ (ఇంగ్లిష్) మరియు వెల్డర్ ట్రేడ్ల యందు రెండవ విడత సీట్ల భర్తీ కొరకు పదవ మరియు ఎనిమిదవ తరగతి ఉత్తీర్ణులై, పద్నాలుగు సంవత్సరముల వయస్సు పైబడిన వారు దరఖాస్తు చేసుకొనటకు 21.07.2024 వరకు పొడగించనైనదని కళాశాల ప్రిన్సిపాల్ బయ్య మల్లయ్య తెలియజేసినారు. రిజిస్ట్రేషన్ కొరకు ఫోన్ నం, ఎస్ఎస్సి మేమో, 4 నుండి 10 తరగతి వరకు బోనపైడ్, కుల ధృవీకరణ పత్రములు, ఈ-మెయిల్ ఐడి., మరియు ఫోటోతో ఇంటర్నెట్ లో దరఖాస్తు చేసుకోవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ బయ్య మల్లయ్య కోరారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-లక్ష రూపాయల రుణమాఫీ అమలుతో సంబరాలు**

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ, జూలై 18 ప్రభాతవార్త*





కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాణి అమలులో భాగంగా మొదటి విడతగా లక్షల రూపాయల వరకు రుణమాఫి అమలు చేసి రైతు సంక్షేమ ప్రభుత్వంగా రైతుల మన్ననలు పొందిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. రుణమాఫీ అమలు సందర్భంగా గురువారం లక్షరూపాయల లోపు రుణమాఫీ చేసి నగదును రైతుల ఖాతాలో జమ చేసినందుకు హర్షం వ్యక్తం చేసిన రైతులు, రైతు సంఘాల నాయకులు తాజా మాజీ ప్రజాప్రతినిధులతో పాటు అధికారులు స్థానిక రైతువేదికలో సుందరంగా అలంకరించి పండుగ వాతావరణంలో సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుల సందేహాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు వీక్షించారు. ఎంపిడిఓ కార్యాలయ ప్రాంతంలోని రైతువేదిక వద్దకు పెద్ద సంఖ్యలోరైతులు ట్రాక్టర్లు, ఎడ్ల బండ్ల ప్రభలతో హాజరయ్యారు. పట్టణంలో ట్రాక్టర్ ర్యాలీ చేపట్టగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) పంచెకట్టులో ప్రత్యేక అకర్షణగా నిలిచి రైతులతో కలిసి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ వేదికవద్దకు చేరుకున్నారు. ప్రతి రైతు కుటుంబానికి రూ.2లక్షల రుణమాఫి సిఎం రేవంత్‌రెడ్డి రైతులనుద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. రైతు రుణమాఫీ నేరుగా రైతుల ఖాతాల జమ చేయబడుతాయని తెలియజేశారు. అనంతరం పట్టణంలోని రాజీవ్‌చౌక్ వద్ద రాజీవ్‌గాంధీ విగ్రహానికిఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏడిఎ పోరెడ్డి నాగమణి, తహాశీల్దార్ హరిబాబు, ఎంపిడిఓ శేషరిగిశర్మ, ఇంచార్జి డిఈ చిల్లంచర్ల అదినారాయణ, జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, 25 వార్డు ఇంచార్జి గోదాల జానకీరాంరెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ శేషరిగిశర్మ, ఇంచార్జి డిఇ చిల్లంచర్ల అదినారాయణ,నల్లగొండ జిల్లా స్టార్ కాంగ్రెస్ క్యాంపియిన్ చైర్మన్ పోలగాని వెంకటేష్‌గౌడ్, నాయకులు బసవయ్యగౌడ్, సజ్జల రవీందర్‌రెడ్డి, అవుల దేవేందర్‌రెడ్డి, కంచుగంట్ల లింగయ్యయాదవ్, సారెడ్డి శంకర్‌రెడ్డి, గుండు నరేందర్, పాతకోటిసుధాకర్, రాజబోయిన నాగరాజు,వెంకటేశ్వర్‌రావు, జంగా వెంకటయ్యయాదవ్, ద్వైద మురళీమోహన్, మండల వ్యవసాయాధికారిణి సరిత, ఎఇఓలు అజ్మీరా సైదులునాయక్, షఫీ, రమేష్‌నాయక్, స్వప్నరెడ్డి, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.




## యువత మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

**- సిఐ చరమందరాజు**

*నేరేడుచర్ల జూలై 18 ప్రభాతవార్త*



యువతీ యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దని హుజూర్‌నగర్ సిఐ చరమందరాజు అన్నారు. గురువారం నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలోవిద్యార్థినీ విద్యార్థులకు మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలపై ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చాలా మంది యువత చిన్న వయసులోనే గంజాయి, మద్యంకు బానిసై తమ ఉజ్వల భవిష్యత్‌ను ఆగం చేసుకుంటున్నారని తెలిపారు. తల్లిదండ్రులు తమ చిన్నారులపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్, కళాశాల ప్రిన్సిపల్ గుడిపాటి లక్ష్మయ్య, ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల్ని చేర్పండి

**భవితకు పునాది వేయండి**

**మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత**

*మిర్యాలగూడ, జూలై 18 ప్రభాతవార్త*



అర్హులైన రెండున్నర ఏళ్ల లోపు పిల్లలందరినీ ప్రీస్కూల్‌లో చేర్పించాలని మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. ఈనెల 15 నుండి 20 వరకు నిర్వహించే 'అమ్మమాట-అంగన్‌వాడి బాట' కార్యక్రమంలో భాగంగా గురువారంమిర్యాలగూడ మండలం బండమీదిగూడెం సెక్టార్ పరిధిలోని ఉట్లపల్లి-2అంగన్‌వాడి తేల్లులు, కౌమార బాలికలు, విద్యార్థులుఅంగన్‌వాడీ టీచర్లు సహాయకుల అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ అధ్వర్యంలో ప్రీస్కూల్ విద్యను ప్రోత్సహించేందుకు వినూత్నంగా చేపట్టిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సేవలపై అవగాహన కల్పించి ప్రజలను చైతన్య పరుస్తారన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల్ని చేర్చండి-వారి భవితకు పునాది వేయండి అనే నినాదంతో చేపట్టిన కార్యక్రమాల విజయవంతానికి కృషి చేయాలని సిడిపిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పి.రేవతి, టీచర్ ఉమామహేశ్వరి,నాగమ్మ, అశావర్కర్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకీ సేవలు

**ముగింపు ఏకానామ ఉత్సవములు**



*మేళ్లచెరువు జూలై 18 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం పల్లకీ సేవలు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, హారతులు,పూర్ణాహుతి, దైవనామస్మరణ భజనలు, అన్న ప్రసాద వితరణ, గుడిసేవలతో ఏకానామ ముగింపు ఉత్సవ కార్య క్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈకార్య క్రమాల్లో చాగంరెడ్డి శంభిరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, రంగభట్టరాచార్యులు, సుదర్శనం ప్రసాదాచార్యులు, నర్సింహాచార్యులు, అనేక మంది వేద పండితులు, బ్రాహ్మణులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## విద్యార్థులు విలువలతో కూడిన చదువు చదవాలి

**-వికాస శిక్షకులు మామిడి సత్యనారాయణయాదవ్**

*మిర్యాలగూడ, జూలై 18 ప్రభాతవార్త*



విద్యార్థులు విలువలతో కూడిన చదువు సాగించాలని మానసిక వ్యక్తిత్వ వికాస శిక్షకులు మామిడి సత్య నారాయణయాదవ్ అన్నారు. గురువారం మిర్యాలగూడ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ అధ్వర్యంలో విద్యార్థినిలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో అయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరుకోవడానికి చదువుతో పాటుగా విలువలతో కూడినజీవనాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, ఉపాధ్యాయులు నాగలత, రజిత,సుకన్య, సునంద, కళమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పారిశుద్ధ్య గ్రామంగా తీర్చిదిద్దుదాం

*మిర్యాలగూడ, జూలై 18 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం తక్కెళ్లపాడ్ గ్రామాన్ని అందరి సహకారంతో ఉత్తమ పారిశుద్ధ్య గ్రామంగా తీర్చిదిద్దుదామని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ గుండు నరేందర్‌గౌడ్ అన్నారు. గురువారం గ్రామంలోని అన్ని వార్డుల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టినట్లు అయన తెలిపారు. అనంతరం అయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ పాటించాలని, స్వచ్ఛ గ్రామ సాధనే తన లక్ష్యమని, దోమల వ్యాప్తి అంటువ్యాధుల నివారణకు గ్రామస్తులు సహకరించాలన్నారు. నేను మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ నిర్వహించిన స్వచ్ఛ కార్యక్రమంలో భాగంగా మురికి కాలువల్లో పూడికతీసి బ్లీచింగ్ చల్లించారు. దోమల వ్యాప్తి అరికట్టేందుకు నీరు, వ్యర్థాలులేకుండా చూడాలని ప్రజలకు సూచించారు. అయన వెంట గ్రామస్తులు, వార్డు ప్రజలున్నారు.



## 21న జిల్లా క్రికెట్ జట్లుకు క్రీడాకారుల ఎంపిక

*మిర్యాలగూడ, జూలై 18 ప్రభాతవార్త*

హైద్రాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్.సి.ఎ) అదేశాల మేరకు నల్లగొండ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో జిల్లా క్రికెట్ జట్టుకు క్రీడాకారుల ఎంపిక చేపడుతున్నట్లుజిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి నాయిని శ్రీనివాస్‌రావు తెలిపారు. స్థానిక హౌసింగ్‌బోర్డులోని క్లియో స్పోర్ట్స్ అకాడమీ మైదానంలో జరిగే ఎంపికకు అండర్-25, 19,16 క్రీడాకారులు హాజరుకావాలన్నారు. ఈ ఓపెన్ సెలక్షన్ ట్రయల్స్‌లో పాల్గొనే క్రికెట్ క్రీడాకారులు ఈనెల 21న తమ వయస్సు నిర్ధారణ పత్రాలతో హాజరుకావాలన్నారు.సొంత క్రికెట్ కిట్టు తీసుకొని రావాలని, వివరాలకు సెల్: 9490993162ను సంప్రదించాలన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నాలుగు డిఏలను విడుదల చేయాలి

మోతె,18జూలై,(ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నాలుగు డిఏలను విడుదల చేయాలని జిల్లా యుటిఎఫ్ కోశాధికారి జి.వెంకటయ్య అన్నారు.గురువారం టిఎస్ యుటిఎఫ్ సభ్యత్వ సేకరణలో భాగంగా మండలంలోని ప్రాథమిక ,ప్రాథమికోన్నత పాఠశాలల్లో సభ్యత్వం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బకాయి పడిన 4 డిఏలను వెంటనే ఇవ్వాలని ,పిఆర్‌సిని ఉపాధ్యాయులకు ఇంప్లిమెంట్ చేయాలని ,ప్రమోషన్లు ఇవ్వగా మిగిలిఉన ఖాళీలను తిరిగి ప్రమోషన్‌లతో నింపాలని డిమాండ్ చేశారు.కెజివిబి ఉద్యోగినిలకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, వెంటనే వారికి బేసిక్ పేస్కేల్ అమలు చేయాలని,ఉపాధ్యాయుల ఎదుర్కొంటునన అనేక సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు



సిహెచ్ వీరారెడ్డి,బి.పాపిరెడ్డి,మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏల సీనయనయ, దామళ్ల నరేందర్,మండల ఉపాధ్యక్షులు సాయిశ్యామ్,జిల్లా విఐటిటి పత్రిక కన్వీనర్ లాలు,వీరన్న,శ్రీను,పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

మోతె,18జూలై,(ప్రభాతవార్త):

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని కోడాడ నియోజకవర్గ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు.గురువారం మోతె మండల రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి,చెక్కుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌తో కలిసి పంపిణీ చేశారు.మండలంలో 66 మంది లబ్దిదారులకు 66,07,656 రూపాయల చెక్కులను అందజేశారు.పేదింటి ఆడబిడ్డల కళ్లలో ఆనందం చూసేందుకు ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా నగదు అందజేస్తుందని ఈ అవకాశాన్ని ఆడబిడ్డలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ కళ్యాణలక్ష్మి,షాధి ముబారక్



చెక్కులను అందజేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోఆర్‌డివో సూర్యనారాయణ, తహసీల్దార్, సంఘమిత్ర ,లబ్దిదారులు ,తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలనకై యువత కృషి చేయాలి

## సూర్యాపేట డీఎస్పీ రవి

(ప్రభాతవార్త,సూర్యాపేట:



డ్రగ్స్ గంజాయి తదితర మత్తుపదార్థాలకు యువత అలవాటు పడి తమ జీవితాలను బలి చేసుకోవద్దని సూర్యాపేట డీఎస్పీ గొల్లూరి రవి సూచించారు. జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం గురువారం శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రవి మాట్లాడుతూ.. మత్తు




పదార్థాల నిర్మూలనలో యువత భాగస్వామి కావాలని కోరారు. విద్యార్థులందరూ కూడా డ్రగ్స్, గంజాయి తదితర ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలను గుర్తించి తెలుసుకొని వాటికి దూరంగా ఉండాలని కోరారు. చదువుకున్న విద్యార్థులు అందరూ తాము డ్రగ్స్‌కు దూరంగా ఉండటమే కాకుండా సమాజంలోని తమ కుటుంబంలోని మిగతా వారందరినీ, స్నేహితులను కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ డ్రగ్స్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్‌స్పెక్టర్ జి.రాజశేఖర్, కళాశాల డైరెక్టర్ కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక హైస్కూల్ విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు

**స్థానిక హైస్కూల్ విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు**
**- డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన**
**-డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం సీఐ శ్రీను నాయక్**

తుంగతుర్తి, జూలై 18 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో గురువారం సీపీ ఆదేశాల మేరకు డ్రగ్స్ వలన కలిగే దుష్పరిణామాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం యువత డ్రగ్స్‌కు అలవాటు పడ్డారని ఇలా వాడుతూ దొరికితే జీవితంలో ప్రభుత్వ ఉద్యోగానికి పనికి రాకుండా అవుతారని అందుకు డ్రగ్స్ వాడి జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ శ్రీనునాయక్ సూచించారు. మత్తు పదార్థాలు సేవించడం ద్వారా అనారోగ్య సమస్యలతో పాటు విలువైన జీవితం అంధకారం కానుందని హెచ్చ రించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువు ుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించ ందుకు విద్యార్థులు, యువత భాగస్వాములు కావాలని ఎస్ఐ ఏడుకొండల్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ోపాధ ్యాయులు ప్రవీణ్ కుమార్, అధ్యాప ుకులు భాస్కర్, యాకయ్య, సహదేవ్, కృష్ణవేణి, సోమలక్ష్మి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# ఘనంగా జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

(తిరుమలగిరి,18జూలై,(ప్రభాతవార్త):



మాజి మంత్రి ,సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి జన్మదిన వేడకలను మండల కేంద్రంలో గురువారం బిఆర్ఎస్ మాజి మండల అధ్యక్షులు అనుముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పేదలకు పండ్లు,స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజి చైర్మన్ కామర్ల జానయ్య, మాజి ఎంపిటిసి మజ్జిగపు వెంకట్‌రెడ్డి,నాయకులు శ్రీనివాస్‌రెడ్డి.జంగిలి శ్రీనివాస్‌యాదవ్,సయ్యద్ ,తదితరులు ఉన్నారు.

# సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

(తిరుమలగిరి,18జూలై,(ప్రభాతవార్త):



రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసినందుకుగాను గురువారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంతకుముందు రైతు వేదికలో నిర్వహించిన రైతు రుణమాఫీ సంబరాల్లో అధికారులు నాయకులు పాల్గొని సిఎం రేవంత్‌రెడ్డి ,వ్యవసాయ శాఖ మంత్రి సమావేశ సందేశాలను వీక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ప్రధానమైన 2 లక్షల రుణమాఫీ అమలులో భాగంగా లక్ష రూపాయల వరకు మాఫీ అయిన రైతులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చిరెడ్డి,భాస్కర్ నాయక్,సీనియర్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి,ఎవో పార్వతి చౌహాన్, సిఈవో కె.నర్సయ్య,ఎఈవోలు ఎల్.స్వాతి, క్రాంతి,రైతులు మైలారిశెట్టి సైదయ్య అనంతరెడ్డి, వెంకట్రాం నాయక్, పద్మ ,జానయ్య, హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

# కాలువ పూడికతీత పనులు

**-ఈనెల 20న పునరుద్ధరణ**

**-ఈఈ అరుణాకర్ రెడ్డి**

(ప్రభాతవార్త, సూర్యాపేట:

పాలేరు జలాశయం నంచు చిల్పకుంట్ల అలాగే చందుపట్ల నీటి శుద్ది కేంద్రాలకు నీటిని అందించే కాలువ యొక్క నీటిమట్టం కనీస స్థాయికి పడిపోవడం వలన దాని పూడికతీత పనులు ఈనెల 18, 19న జరుగుతున్నాయని ఈఈ అరుణాకర్ రెడ్డి తెలిపారు. చిల్పకుంట్ల పరిధిలోని 168 గ్రామాలు(నూతనకల్ 33, మద్దిరాల 27, తుంగతుర్తి 48, నాగారం 21, జాజిరెడ్డిగూడెం 39) చందుపట్ల పరిధిలోని 185 గ్రామాలు(సూర్యాపేట 30, చివ్వెంల 69, మున్సిపాలిటీ విలీన గ్రామాలు 24, ఆత్మకూర్(ఎస్) 58, మోతె 4)లకు మిషన్ భగీరథ నీటిని నిలిపి వేయడం జరిగింది. మరల 20వ తేదీన పునరుద్దరించడబడుతుందని, ఆయా గ్రామాల ప్రజలు సహకరించాలని ఈఈ మిషన్ భగీరథ ఏ.అరుణాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరం కాకూడదు

### -దాతల సహకారంను సద్వినియోగం చేసుకోవాలి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

గ్రామీణ విద్యార్థులు ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువుకు దూరం కాకుడదనే సంకల్పంతో బస్వాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ బెజ్జంకి వెంకట నర్సింహ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన వారసులు అందించే మెరిట్ స్కాలరిషిప్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. గురువారం భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెరిట్ విద్యార్థులకు, బెజ్జంకి నరోత్తంరెడ్డి, బెజ్జంకి మాణిక్ రెడ్డి, సామ సుష్మా, కోమటిరెడ్డి స్వప్నలు అందించిన రూ.50వేలు నగదును నల్గురు విద్యార్థులకు(ఒక్కొరికి రూ.12,500) అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ.. పుట్టిన ఊరును, చదువుకున్న పాఠశాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందించి, విద్యార్థులను ప్రోత్సహించే దాతలకు ఆయన అభినందనలు తెలిపారు. విద్యార్థులు దాతల సహకారంను సద్వినియోగం చేసుకుని, ప్రయోజకులు కావాలని ఆయన కోరారు. అనంతరం దాతలను పాఠశాల



ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సన్మానం చేశారు. పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ డి.కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కొండ మడుగు బాలమణి, మెరిట్ స్కాలర్ షిప్ దాతలు సామ సుష్మా, కోమటిరెడ్డి స్వప్న, కుమారి రుచిక, గ్రామానికి చెందిన దివ్యాంగుల హక్కుల నాయకులు మచ్చ ఉపేందర్, మెరిట్ స్కాలర్‌షిప్‌లు పొందిన విద్యార్థులు చందన, వైశాలి, శ్రవంతి, అభిలాష్, బస్వాపూర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు రుణామాఫీ చేయడం అభినందనీయం

### -డీసీసీ వైస్ ప్రెసిడెంట్ ధ్యాప కృష్ణారెడ్డి

*గుండాల ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో రైతు రుణమాఫీ కార్యక్రమం సందర్భంగా రైతు వేదికలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.లక్ష వరకు రుణమాఫీ చేసి రైతులతో ముఖాముఖి జరిగిన కార్యక్రమంలో రైతులు, మండల స్థాయి నాయకులు, ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు. గుండాల మండలంలో 2223 మంది రైతులకు మేలు జరుగుతుందని, ఎన్నికల మందు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఇచ్చిన వాగ్దానంలో భాగంగా ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించడం రైతులకు ఎంతో మేలు జరుగుతుందని డీసీసీ ఉపాధ్యక్షుడు ధ్యాప కృష్ణా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి లావణ్య, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి.షర్ఫుద్దీన్, మండల కాంగ్రెస్ ఎస్సీ



సెల్ అధ్యక్షుడు రాజరత్నం, మాజీ సర్పంచులు దార సైదులు, ఏలూరు రాంరెడ్డి, జోగు శ్రీశైలం, బాసిరెడ్డి, ఇమ్మడి దశరధ, నాగరాజు, మండల వ్యవసాయ శాఖ ఏఈవోలు క్రాంతి, రాంసింగ్, శ్రీశైలం, భార్గవి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ నిధులు

### -ఇచ్చిన మాట, చేసిన వాగ్దానం నిలబెట్టుకుంటాం

### -తోటకూరి వెంకటేష్ యాదవ్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*

మొదటి విడతగా రాష్ట్రవ్యాప్తంగా లక్ష వరకు ఉన్న రైతు పంట రుణాలను మాఫీ చేసిన సందర్భంగా గురువారం భువనగిరి మండలంలో అనాజిపురం రైతు వేదిక కార్యాలయం వద్ద నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా పాల్గొన్న రైతులు, కార్యకర్తలు ఆనందంతో కాన్ఫరెన్స్‌లో భాగంగా పాల్గొన్న రైతులు, కార్యకర్తలు ఆనందంతో హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిల చిత్రపటానికి పాలాభిషేకం చేసి బానసంచ పేల్చి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి



బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, భువనగిరిమ ఒడల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పాశం శివానంద్, తోటకూర వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ మహాధర్నాను జయప్రదం చేయండి

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*




భారతీయ జనతా యువ మోర్చా అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ.. ఈనెల 20వ తేదీన హైదరాబాద్ ఇంద్ర పార్క్ దగ్గర జరుగు నిరుద్యోగ మహాధర్నాను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ మహేష్, భువనగిరి పట్టణ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్, వివిధ మండలాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం చేసిన మాజీ ఎంపీటీసీ

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రఘునాధపురం గ్రామంలో ఇటీవల గంధమల్ల నర్సమ్మ అనారోగ్యంతో మరణించగా ఆ కుటుంబానికి గురువారం రఘునాధపురం మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ రూ.5వేలు ఆర్థిక సాయం అందజేసి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో చల్లురు పోషయ్య, కలకుంట్ల సంపత్, చల్లూరు బానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త

## రైతులకు ఇచ్చి మాటను నెరవేర్చిన ప్రభుత్వం

*ఆలేరు ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా సంతోషం వ్యక్త పరుస్తూ టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ ఎన్నికల కోకన్వీనర్ పల్లె శ్రీనివాస్ గౌడ్ రైతులతో కలిసి ఆలేరు మండల కేంద్రం మంతపురి గ్రామంలో స్థానిక గౌడ సంఘం భవనంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని సోనియమ్మ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో సందర్భంగా ప్రజలకు రైతులకు చెప్పడం జరిగింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం కానుంది అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 2 లక్ష రుణమాఫీ చేస్తున్న సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి ఆలేరు నియోజకవర్గ ప్రజల తరపున ఆలేరు రైతాంగం తరపున హృదయ పూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నోముల చంద్రశేఖర్, గౌడ రాజాలు, నర్సయ్య, బిట్కూరి మల్లయ్య, ఐలి శ్రీను, నర్సింహులు, భాస్కర్, లింగం, సిద్ధులు, సత్తి, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు, పెన్నుల పంపిణీ

*గుండాల ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని బీసీ కాలనీ నివాసి, చెన్నైలో స్థిరపడిన బాసాని రామకృష్ణ స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు గురువారం పాఠశాల పిల్లలందరికీ ఉచితంగా బ్యాగులు, పరీక్ష ప్యాడులు, పెన్నులను పంపిణీ చేసి పలువురి మన్ననలు పొందారు. పంపిణీ కార్యక్రమం అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వ బడిలో అందే నాణ్యమైన విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి దేవనబోయిన లింగయ్య, ఇంచార్జి టీచర్ వెంకటేశ్వర్లు, కోడపర్తి సాయి, మేకల రమేష్, డి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కుతడి సురేష్

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*




యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన ఎరుకల ముద్దు బిడ్డ కుతాడి సురేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గురువారం నియామక పత్రం అంద ుకున్నారు. తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం హైద రాబాద్ రాష్ట్ర గౌరవ సలహాదారులు శ్రీరామ్ సదానందం, రాష్ట్ర అధ్యక్షుడు లోకినీ రాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుతడి రవికుమార్, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నియామక పత్రం అందుకున్న సందర్భంగా మాట్లాడుతూ.. నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా అయ్యప్ప దేవాలయం విగ్రహాల ఊరేగింపు

## ఆగష్టు 17, 18, 19న ఆలయ విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాలు

*నేరేడుచర్ల జూలై 18 ప్రభాతవార్త*





నేరేడుచర్ల పట్టణంలో విజయదుర్గ ఆలయం సమీపంలో నూతనంగా నిర్మించిన అయ్యప్పస్వామి ఆలయంలో ప్రతిష్టించే విగ్రహాల ఊరేగింపును గురువారం స్థానికవీధుల్లో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప దేవాలయంలో ప్రతిష్టించనున్న శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామి, గణపతి సుబ్రహ్మణ్యం , మాలికాపురతమ్మ అమ్మవారి విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలపై మేళతాళాలు, బాణసంచా చప్పుళ్లు, ఓం స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తుల శరణు ఘోషల నడుమ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. పట్టణానికి చెందిన కీ.శే.కొణతం గోపిరెడ్డి కుమారుడు కొణతం కృష్ణారెడ్డి ఆలయ నిర్మాణానికి స్థలాన్ని ఇవ్వగా దాతల సహకారంతో సుమారు రూ.కోటిన్నర వ్యయంతో శ్రీవిజయ దుర్గ ఆలయం సమీపంలో అత్యంత సుందరంగా ఆలయాన్ని నిర్మించారు. ఆగష్టు 17, 18, 19న నూతనంగా నిర్మించిన ఆలయంతోపాటు అయ్యప ్పస్వామి విగ్రహం, ఇతర దేవతామూర్తులు, ధ్వజ స్థంభ ప్రతిష్టాపన కార్యక్రమాలు చేపట్టనున్నారు. ప్రతిష్టించనున్న విగ్రహాలు తమ గృహాల ఎదుటకు వచ్చిన స్వామివారి వాహనానికి మహిళ భక్తులు ఎదురెళ్లి హారతులు ఇచ్చి విగ్రహాలకు పూజలు చేసి కనులారా వీక్షించారు. ఈ ఊరేగింపులో మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన వెంకటరెడ్డి, కౌన్సిలర్ రణపంగ నాగయ్య, ఎస్ ఐరవీ ందర్‌నాయక్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పారేపల్లి శేఖర్‌రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధూళిపాల ధనుంజయనాయుడు, ఆలయ కమిటి సభ్యులు కొణతం కృష్ణారెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, యారవ సురేష్, రాచకొండ రామ్మోహన్‌రావు, దర్గారావు, చిట్యాల శ్రీను, చిన్నపల్లి శ్రీను, ఐల శ్రీను, కొణతం ఆదిరెడ్డి, దొంతిరెడ్డి వెంకటరమణారెడ్డి, యడవెల్లి వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, యామిని వీరయ్య, రాచకొండ రామకోటేశ్వరరావు, పొనుగోటి జంగారావు, గుర్రం మార్కండేయ, పులిజాల వెంకటరమణారావు, నీలా శ్రీనివాస్, భువనగిరి అంజయ్య, చిత్తనూరి సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, కొణతం సీతారాంరెడ్డి, ఇనపాల పిచ్చిరెడ్డి, కట్ట గణేష్‌రెడ్డి, బెల్లంకొండ నరసింహారావు, తాళ్ల సురేష్‌రెడ్డి, నంద్యాలశ్రీను, వజ్రం సత్యం , ఐల శ్రీను, కొణతం రాంరెడ్డి, చింతమల్ల సైదులు, రామావత్ పాండునాయక్, సపావత్ రాము, మాశెట్టి మోహన్, శ్రీను, రాంరెడ్డి, పలువురు మహిళ భక్తులు తదితరులు పాల్గొన్నారు.




# రుణమాఫీతో రైతులకు మేలు

## - సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 18 ప్రభాతవార్త*



తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2 లక్షల రుణమాఫీతో పేద రైతులకు మేలు జరుగుతుందని సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. గురువా రంసిపిఐ కార్యాలయంలో జరిగిన పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడ ుతూ రైతులకు ఇచ్చిన వాగ్దానం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగారైతుల కోసం రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేయడం అభినందనీయమన్నారు. ఈ రుణమాఫీతో 11.50 లక్షల మంది రైతులు లబ్ది పొందుతారని హర్షం వ్యక్తం చేశారు. అర్హులైన రైతులకు రేషన్ కార్డుతో సంబంధం లేకుండా రుణమాఫీ చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులుకంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జక్కుల రమేష్, రైతు సంఘం పట్టణ కార్యదర్శి మామిడి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడిల్లో చేర్పించిన చిన్నారులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుంది

*మేళ్లచెరువు జూలై 18 ప్రభాతవార్త*




మండలకే ంద్రమైన మేళ ్లచెరువులో 14 గ్రామ పంచాయితీల పరిధిలో గల 41 అంగన్వాడి కేంద్రాల టీచర్లు, ఆయాలు సారధ్యంలో ఇంటింటికి అమ్మమాట -అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి అధికారులు దేవిశెట్టి రమణ, గుగులోతు రజిని మాట్లాడుతూ 30 నెలలు నిండిన బాల, బాలికలు అందరినీ అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించి 6 సంవత్స రాలు వయసు వచ్చేంత వరకు అంగన్వాడి కేంద్రాల్లో ఉంచిన చిన్నారులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని అన్నారు. చిన్నారులకు అక్షరజ్ఞానంతోపాటు మానసిక ఉల్లాసం, పౌష్టికాహారం, అహ్లాదకర వాతావరణం, మంచి భద్రత లభిస్తుందన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ఏ మా త్రం తీసిపోని విధంగా అంగన్వాడి కేంద్రాలను తీర్చిదిద్దుతున్నామన్నారు. చిన్నారులకు ఆట పాటలు, కథలతో పాటు సంభాషణ నైపుణ్యం, ప్రాథమిక విద్య శ్రద్దగా నేర్పిస్తున్నామని, ఉచిత పౌషికాహారము, ఉచిత విద్య, వైద్యం అందిస్తున్నామని తెలిపారు. మాతృత ్వం, మానవత్వం మేళవించి టీచర్లు, ఆయాలు, పిల్లలను అక్కున చేర్చుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉల్లి ప్రియాంక, కనకమ్మ, సుగుణ, మరియమ్మ, శ్రీవిద్య, సునిత, దాదమ్మ, లక్ష్మి, వెంకటరమ ణ, త్రివేణి, జయమ్మ, నీలా, జ్యోతి, కైలా, కళావతి, పూలాభాయి, సుఖీభాయి, వరలక్ష్మితోపాటు అన్ని కేంద్రాల టీచర్లు, ఆయాలు, పాల్గొన్నారు.

# వీడియో గ్రాఫర్ల ఫొటో టెక్ ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

*నేరేడుచర్ల జూలై 18 ప్రభాతవార్త*



ఈనెల 26, 27, 28 తేదీల్లో హైద్రాబాద్‌లో తెలంగాణ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఫొటో టెక్ ఆధ్వర్యంలో నిర్వహించే ఎక్స్ పో పోస్టర్‌ను గురువారం నేరేడుచర్లలో ఆవిష్కరించారు. అనంతరం ఇటీవల గాయపడిన ఇంజమూరి మధుకు రూ.10 వేల ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కూకుంట్ల లాలయ ్య, రాష్ట్ర ఉపాధ ్యక్షులు వంగూరి యాదగిరి, జిల్లా కోశాధికారి బండారు లాలు, జిల్లా ఇంఛార్జ్ గొట్టం రవి, జిల్లా మీడియా ఇంఛార్జ్ నగేష్, చేపూరి లక్ష్మణ్‌రావు, సూర్యాపేట జిల్లా సలహాదారు ఉద్దోజు శ్రీనివాసచారి, మండల గౌరవ అధ్యక్షులు చందమళ్ల శ్రీరాములు, మండల అధ్యక్షులు ఇంజమూరి వెంకటేశ్వర్లు, కోశాధికారి నరసింహాచారి, ప్రధాన కార్యదర్శి పంగ బుచ్చిబాబు, మండల ఫొటోగ్రాఫర్లు రవి, చరణ్, సందీప్, గౌస్, లతీఫ్, మహేష్, రాజేష్, నీలా సందీప్, సురేష్, బెంజిమన్, మధు, హుజూర్‌నగర్ ఫొటోగ్రాఫర్లు కృష్ణ, జాన్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

*నేరేడుచర్ల జూలై 18 ప్రభాతవార్త*



ఉద్యమనేత, సూర్యాపేట శాసన సభ్యులు, మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి జన ్మదిన వేడుకలను గురువారం బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు,మాజీ ఎంపిపి చెన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద్ద సైదులు, మాజీ గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, నాయకులు రాపోలు నవీన్, ఇనపాల పిచ్చిరెడ్డి, ఇంజమూరి రాజేష్, బొడ్డుపల్లి సుందరయ ్య, లంకపల్లి నాగార్జున, లకుమల్ల రవీందర్,జెట్టి వెంకన్న, సైదిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కాశీ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత కిసాన్ సభ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా కొప్పోజు సూర్యనారాయణ

*హుజూర్‌నగర్‌రూరల్ జూలై 18 ప్రభాతవార్త*



అఖిల భారత కిసాన్ సభ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని గోపాలపురంకు చెందిన కొప్పోజు సూర్యనారాయణను ఎన్నిక చేశారు. జూలై 16, 17 తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కిసాన్ సభ ఏఐకెఎస్ జాతీయ కౌన్సిల్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కౌలురైతుల కార ్యదర్శిగా పని చేస్తున్న కొప్పోజు సూర్యనారాయణను ఏఐకెఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎంపిక చేశారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 14 రకాల పంటలకు నామమాత్రపు ధర ప్రకటించి రైతులకు అన్యాయం చేసిందని విమర్శ ్ంచారు. స్వామినాథన్ కమీషన్ సిఫారసులను అమలు చేయడం ద్వారానే రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. నాయకులు కంబాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నర్సయ్య, రమేష్,పొనుగుపాటి వా సుదేవరావు, ధన్‌రాజ్‌రెడ్డి పాల్గొన్నారు.

# కన్నుల పండువగా రైతు సంబరాలు

*మేళ్లచెరువు జూలై 18 ప్రభాతవార్త*

మండలంలోని రామాపురం రైతు వేదికలో గురువారం రైతుల బ్యాంకు రుణాల మాఫీ సందర ్భంగా రైతు సంబరాలను కన్నుల పండువగా నిర్వహిం చారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతులందరు కృతజ్ఞతలు, అభిన ందనలు తెలియజేశారు. ము ఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. నేడు తొలిదశ రుణమాఫీలో 2,127 మంది మండలంలోని రైతులకు బ్యాంకు రుణాలు మాఫీ అయ్యాయి. ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివా స్ గౌడ్, స్పెషల్ ఆఫీసర్ పద్మ, తహసిల్దార్ జ్యోతి, ఎంపిడివో అజ్గర్ అలీ, ఎంపివో గోపి, వీరనాగరాజు, అన్నపూర్ణ, దుర్గాభవాని, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు,రాజే ంద్రబాబు, రాజశేఖర్‌తోపాటు ప్రభుత్వ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డం సాగర్‌రెడ్డి



*తిరుమలగిరి (సాగర్), జూలై 18, ప్రభాతవార్త:*

రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డం సాగర్‌రెడ్డి అన్నారు. గురువారం తిరుమలగిరి (సాగర్) మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి, పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్‌రెడ్డిలు సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర ఏ రాష్ట్రానికి కానీ, ఏ పార్టీకి కానీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ఎప్పుడు రైతుల పక్షపాతి రైతుల సంక్షేమం కోరే పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన మాట అనాడు వరంగల్ డిక్లరేషన్‌లో మాటలు నిలబెట్టుకున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కలసాని చంద్రశేఖర్, కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, మండల కాంగ్రెస్ నాయకులు నెమలి శ్రీధర్‌రెడ్డి, శౌరినాయక్, హచ్చునాయక్, వెంకన్న, పాపిరెడ్డి, నాగేందర్‌నాయక్, జవహార్, కాశీరాం, శంకర్‌నాయక్, జబ్బార్, గురునాథం, శ్రీనివాసరెడ్డి, బిచ్యాలునాయక్, ప్రభాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజోలు, సర్దార్, అంజి, మల్లయ్య, మైసయ్య, నాగరాజు, ఫృద్వీ తదితరులు ఉన్నారు.

# రైతుల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## - మాజీ మంత్రి హరీష్‌రావు రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుల డిమాండ్




*తుంగతుర్తి, జూలై 18త ప్రభాతవార్త:*

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట, హామీ మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రకటించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షపాతి అని, తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ అన్నారు. గురవారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి సెంటర్ వద్ద టపాకాయలు పేల్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలు అమలు చేస్తున్నాయని అన్నారు. రైతులకు మొదటి దశలో లక్ష రుణమాఫీ ఆగస్టు చివరి నాటికి రెండు లక్షల రుణమాఫీ జరగనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో వాగ్దానం చేసిన మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు డౌన్ డౌన్ అంటూ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి రైతు కళ్లలో ఆనందం చూడాలన్నదే కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ ఆదేశాల మేరకు దేశంలో మొదటిసారిగా ఒకేసారి రుణమాఫీ జరుగుతున్నటట్లు సుమారు 31వేల కోట్ల మేరకు నిధులు ఖర్చు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కేసీఆర్ మాయమాటలను ప్రజలు నమ్మవద్దని అన్నారు. అనంతరం వివిధ గ్రామాల రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రైతు సదస్సు సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, తిరుమల ప్రగఢ కిషన్‌రావు, ఓరుగంటి సత్యనారాయణ, గ్రామశాఖ అధ్యక్షుడు రాంబాబు యాదవ్, పెద్దబోయిన అజయ్, కటకం సూరయయ, రమేష్, మాచర్ల అనిల్, అక్కినపల్లి రాములు, అక్కినపల్లి నరేష్, అబ్దుల్లా, మల్లేష్ నేత, రమేష్, బొంకూరి నాగయ్య, బొంకూరి రంజిత్, బొంకూరి సుమన్, ప్రసాద్ రైతుల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కళ్లలో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*మద్దిరాల, జూలై 18 ప్రభాతవార్త:*

రైతుల కళ్లలో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రెండు లక్షల రుణమాఫీలో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలో భాగంగా ఏకకాలంలో రెండు లక్షల రుపాయల మాఫీలో గురువారం లక్ష రూపాయల రుణాలను మాఫీ చేసిందని ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం మడమ తిప్పకుండా అమలు చేసిందని ఇది రైతు ప్రభుత్వమని ఇది చేతల ప్రభుత్వమని అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కా ంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలా మల్లుయాదవ్, స్పెషల్ ఆఫీసర్ నాగయ్య, ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, తహసీల్దార్ అమీన్ సింగ్, మండల వ్యవసాయ అధికారి వికాస్ పాటిల్, మండల కిసాన్‌సెల్ అధ్యక్షుడు వాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల సేవాదల్ అధ్యక్షులు వల్లపు రమేష్ యాదవ్ పచ్చిపాల వెంకన్న, గ్రామశాఖ అధ్యక్షులు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధనకై ఉద్యమించాలి

## సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి

*కొండమల్లేపల్లి, జూలై 18 ప్రభాతవార్త:*

కార్మికుల హక్కుల సాధనకై ఉద్యమించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి అన్నారు. కొండమల్లేపల్లి మండలంలోని చెన్నారంలో సీపీఐ గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పోరేట్ శక్తులకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూడ అమలు చేయ´ాలని కోరారు. ఈ క ార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యద ´ర్శి పల్లా దేవేందర్ రెడ్డి, మండల కార్యదర్శి గు మ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, సహాయ కా ర్య దర్శి శేఖరాచారి, వీరస్వామి, ధర్మయ్య, ఇద్దయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వల్లమల్ల ఆంజనేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# కన్నుల పండువగా రైతు సంబరాలు

*మేళ్లచెరువు జూలై 18 ప్రభాతవార్త*



మండలంలోని రామాపురం రైతు వేదికలో గురువారం రైతుల బ్యాంకు రుణాల మాఫీ సందర్భంగా రైతు సంబరాలను కన్నుల పండువగా నిర్వహించారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రైతులందరు కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. నేడు తొలిదశ రుణమాఫీలో 2,127 మంది మండలంలోని రైతులకు బ్యాంకు రుణాలు మాఫీ అయ్యాయి. ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయాధికారి పెద్ది శ్రీనివా స్ గౌడ్, స్పెషల్ ఆఫీసర్ పద్మ, తహసిల్దార్ జ్యోతి, ఎంపిడివో అజ్గర్ అలీ, ఎంపివో గోపి, వీరనాగరాజు, అన్నపూర్ణ, దుర్గాభవాని, వెంకటేశ్వర్లు, శ్రీనివాసం ాావు, రాజే ంద్రబాబు, రాజశేఖర్‌తోపాటు ప్రభుత్వ సిబ్బంది, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ఉచిత శిక్షణ ఏర్పాటు చేసినందుకు హర్షణీయం

*తుంగతుర్తి, జూలై 18 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి ఆర్‌ఎంపీ, పీఎంపీలకు శిక్షణ ఇచ్ ్చ సర్టిఫికేట్ అందించేందుకు సంబంధించిన జీవో చేయమని సూచనలు చేయడం జరిగింది. అందుకు గాను సీఎం రేవంత్ రెడ్డికి ఆర్‌ఎంపీ, పీఎంపీల తరపున ధన్యవాదములు తెలిపారు. తెలిపిన వారిలో అధ్యక్షులు పప్పు వెంకన్న, ప్రధాన కార్యదర్శి పూనవెల్లి భిక్షం, ఉపాధ్యాక్షులు కత్తరోజు కొత్తయ్య, సహకార్యదర్శి మల్లయ్య, పులుసు శేషు, వెంకన్న, నాగరాజు పాల్గొన్నారు.

# అంకితం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అంగన్‌వాడీ కేంద్రంలో బ్యాగుల పంపిణీ

*తుంగతుర్తి, జూలై 18 ప్రభాతవార్త:*

అంకితం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట మాజీ శాసనసభ్యురాలు మల్లు స్వరాజ్యం జ్ఞాపకార్థం కర్విరాల కొత్తగూడెం పీఎస్, జడ్పీహెచ్‌ఎస్‌లలో విద్యార్థులకు అలాగే గ్రామ అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఉపయోగపడే వస్తువులు, బ్యాగులు, మిఠాయి తదితర సామాగ్రి మల్లు స్వరాజ్యం కూతురు పాదూరి కరుణ ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. ° అంగన్‌వాడీ ఆయాలను, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంకితం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బీమిరెడ్డి నరసింహారెడ్డి, కుమారలు బీమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మల్లు కపోతంరెడ్డి, దాచుపల్లి సింగారెడ్డి పాల్గొన్నారు.



# ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం

**నార్కట్‌పల్లి, జులై 18 ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తూ ప్రజారంజకమైన పాలనను అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు ఆదర్శ నయమైనదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు.గురువారం రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు ఏకకాలంలో 2 లక్షల వరకు రుణ మాఫీ చేస్తానని ఇచ్చిన హామీ మేరకు మొదటి విడతగా లక్ష రూపాయల రుణమాఫీకి ఉత్తర్వులు జారీ చేసి అందుకు సంబంధించిన డబ్బులను నేరుగా రైతుల ఖాతాలోకి జమచేసిన ప్రజా ప్రభుత్వం పనితీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల రైతుల తరపున ఆయన ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకములు నిర్వహించారు.గత ప్రభుత్వంలో రైఉల రుణమాఫీ పేరుతో చేసిన మోసాలను ప్రజలు ఎరుగుదురని, అందుకు పూర్తి విరుద్ధంగా విడత వారీగా కాకుండా మొత్తం రుణాన్ని ఒకే దఫాలో మాఫీ చేసినందుకు గాను ముఖ్యమంత్రికి రైతులు, మరియు నాయకుల కృతజ్ఞతలె తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, దూదిమెట్ల సత్తయ్య, పాశం శ్రీనివాస్ రెడ్డి, రేగట్టె



నవీన్ రెడ్డి,కొమ్మనబోయిన మల్లేష్, సట్టు సత్తయ్య, వేముల నర్సింహ్మా, శంకర్, నరేందర్ రెడ్డి, కొంపెల్లి సైదులు, పుల్లెంల శ్రీనివాస్, గాయం శ్యాంసుందర రెడ్డి, ఇడుకుళ్ళ సంపత్, ఎస్‌కె.సమ్మద్ తదితర నాయకులు కార్యకర్తలు, రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతుల రుణం తీర్చుకుంటున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

**నార్కట్‌పల్లి, జులై 18 ప్రభాతవార్త**



గత 10 సంవత్సరాలుగా అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ కాలం వెల్లిబుచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ఆగడాలకు అడ్డుకట్టవేసి తమ కలలు సాకారం కావలని కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చుకుంటూ అందరి రుణం తీర్చు కుటుంది తెలంగాణ కాగ్రెస్ ప్రజా ప్రభుత్వం అని నికరేకల్ నియోజక వర్గ శాసన సభ్యులు వేముల వీరేశం.గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల రుణమాఫీ కార్యక్రమాన్ని అమలు చేసిన దృశ్యాలను నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో వీడడియో కాన్ఫరెన్స్ ద్వారా రుణమాఫీ సంబరాలను నిర్వహించి మాట్లాడారు.మొత్తం మూడు దఫాల్లో లక్ష, లక్షాయాభైవేలు, రెండులక్షల లోపు స్వల్పకాలిక రుణాలు అన్నింటిని రేషన్ కార్డు ప్రామాణికం లేకుండానే ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో కూడా రైతులు సంబరాలు జరుపుకుంటున్నారని , ముఖ్యమంత్రికి తమ కృతజ్ఞతలు తెలుపుతున్నారని, అదే ప్రజా ప్రభుత్వం పనితీరని అన్నారు.కార్యక్రమంలో అన్ని బ్యాంకుల అధికారులు, మాజి ప్రజాప్రతినిధులు, అన్ని క్లస్టర్ల విస్తరణ అధికారులు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రూ.5 లక్షల బీమా చెక్కు అందజేత

**చౌటుప్పల్, జూలై 18 ప్రభాతవార్త**



జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు సంగం చంద్రశేఖర్ గత ఆరు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఆ కుటుంబానికి ఉచిత ప్రమాద భీమా పథకం కింద మంజూరు అయిన రూ.5 లక్షల బీమా చెక్కును హైద్రాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు, రాష్ట్ర నాయకులు పర్నె శివారెడ్డిలు బుధవారం మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు శివారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే క్రియాశీలక సభ్యత్వ నమోదులో మునుగోడులో 300 సభ్యత్వాలు చేయించి అగ్ర స్థానంలో నిలిపామన్నారు. పార్టీ క్రియాశీలక జన సైనికులు, వీర మహిలలకు బరోసా కల్పించేందుకు నిరతంరం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ నేమూరి శంకర్‌గౌడ్, రాధ, రాజలింగం, నియోజవకర్గ ఇంచార్జీ గోకుల రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

## తెలంగాణ ఉద్యమ నాయకుల అధ్వర్యంలో జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త, జులై 18:**



హాలియాలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద తెలంగాణ ఉద్యమ నాయకుల అధ్వర్యంలోగురువారం సూర్యపేట ఎమ్మెల్యే గుంతకంట్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉద్యమనాయకులంతా కలిసి కేక్ కట్ చేసి జగదీష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్‌రెడ్డి, కౌన్సిలర్ల ఫోరం జిల్లా అధ్యక్షులు వర్ర వెంకట్‌రెడ్డి, ఉడుతూరి శ్రీనివాస్‌రెడ్డి, బండి రమేష్, దుబ్బ శివాజీ, మద్దిమడుగుమార్క్, షేక్ హుస్సేన్, రావులపాటి ఎల్లయ్య, పొట్టేపాక కళ్యాణ్, కంచుకొమ్ముల నర్సింహా, జానీ, అఖల్, శ్రీను, గురజాల సైదులు, మనోహర్‌నాయుడు, చల్లా మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త, జులై 18:**

మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే గుంటకంట్ల జగదీష్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం నాగార్జునసాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నోముల భగత్ కేక్ నుకట్ చేసి కార్యకర్తలకు పంచి జగదీష్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు వడ్డే సతీష్‌రెడ్డి, నల్లగొండ సుధాకర్, ఉర్లగొండ వెంకటయ్య, ఏడుకొండలు, సురభి రాంబాబు, పగడోజు సైదాచారి, రావుల లింగయ్య, దుండిగల శ్రీను, రెడ్డిపల్లి జానకిరాములు, షేక్ హుస్సేన్, వంశీ, శ్రవణ్, మధు, అజయ్, భాస్కర్, శివ తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలతో మానసిక ఉల్లాసం

**హాలియా, ప్రభాతవార్త, జులై 18:**



క్రీడలతో యువకులకు మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం అనుముల మండల పంగవానికుంట గ్రామంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సూచించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే క్రికెట్ ఖడి యువకులను ఉత్సాహ పరిచారు. కార్యక్రమంలో చింతల చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, అబ్బిడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ సంబరాల్లో పాల్గొన్న రైతులు నాయకులు

**బీబీనగర్, జూలై 18 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలంలోని రాయరావుపేట గ్రామంలోని రైతు వేధికలో గురువారం జరిగిన రైతు రుణమాఫీలో భాగంగా వర్చువల్ పద్దతిలో సిఎం రేవంత్‌రెడ్డి రైతు ఖాతాల్లో నేరుగా రుణమాఫీ చేశారు. ఈ సందర్భంగా రైతులు, నాయకులు సంబరాలు నిర్వహించారు. పటాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. మండల వ్యాప్తంగా 1650 మంది రైతులు రుణమాఫీ పొందుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణ, కాంగ్రెస్ నాయకులు గోలి పింగల్‌రెడ్డి, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గోలి నరేందర్‌రెడ్డి, గడ్డం బాల్‌రెడ్డి, మాజీ జెడ్పీటిసి సందిగారి బస్వయ్య, చెరుకు అచ్చయ్యగౌడ్, సుర్కంటి సత్తిరెడ్డి, మన్నె రాజేశ్వర్, కాసుల ఆంజనేయులుగౌడ్, దండెం ప్రభాకర్, పంజాల పెంటయ్యగౌడ్, గూడూరు నిఖిల్‌రెడ్డి, బద్దం వాసుదేవరెడ్డి, కురుమిళ్ల కృష్ణారెడ్డి, కొమ్మిడి సుభాష్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, చింతల శ్రీనివాస్‌రెడ్డి, మన్నె బాలరాజు, రంగోళ్ల సత్యనారాయణ ముదిరాజ్, శంకరయ్య, సతీష్ నాయక్, అప్రోజ్ అలీ, శ్రీధర్, ఎఇఓలు శ్రావణ్‌కుమార్, ఉమా మహేశ్వరీ, సునిత, రహీమున్నిసా, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన సేవాకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**డిండి, జూలై 18,ప్రభాతవార్త**

స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు ఏర్పాటు గావించబడిన ప్రజా పాలన సేవ కేంద్రమును సద్వినియోగపర్చుకొని లబ్ధి పొందాలని ఎంపిడిఓ యస్.డి.డ్యానియల్ ఒక ప్రకనలో కోరారు. ఈమేరకు గురువారం విడుదల చేసిన వివరాల ప్రకారం ప్రజాపాలన కార్యక్రమములో భాగముగా ప్రభుత్వము ప్రతిష్టాత్మకముగా చేపట్టిన అభయహస్తములో గృహజ్యోతి (200 యూనిట్ల వరకు జీరో బిల్లు) మరియు మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయల సబ్సిడీపై గ్యాస్ సరఫరా చేయు కార్యక్రమమునందు దరఖాస్తు చేసుకున్న వారికి అందరికీ అమలుపరిచి లబ్ది చేకూర్చేలా చర్యలు చేపట్టేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాలిచ్చినట్లు తెలిపారు. మండలము నందని వివిధ గ్రామపంచాయతీలకు చెందిన వారు ప్రజా పాలన కార్యక్రమములో దరఖాస్తు చేసుకొని లబ్ది చేకూరని ఎడల ఇట్టి ప్రజాపాలన సేవా కేంద్రమును ఉపయోగించుకొని లబ్ధి చేకూర్చుకొనవలసినదిగా కోరారు. ప్రజా పాలన సేవా కేంద్రమునకు పచ్చునప్పుడు రసీదు ఆహార భద్రత కార్డు, రేషన్ కార్డు ను అనసంధానం చేసిన ఆధార్ కార్డుజిరాక్స్ ఉఆ నెంబరు ఉన్న గ్యాస్ ఫామ పుస్తకము జిరాక్స్ గత మాసము లేదా ప్రస్తుత మాసము కరెంటు బిల్లు వెంట తీసుకొని వచ్చి లబ్ది పొందాలన్నారు.

# అంబరాన్నంటిన రైతు రుణమాఫీ సంబరాలు

**-వరంగల్ డిక్లరేషన్ అమలు**
**-గ్రామాల్లో పండుగలా నిర్వహించిన సంబరాలు**
**-ఆగస్టు 15 నాటికి రుణమాఫీ ప్రక్రియ పూర్తికి చర్యలు**



**ప్రభాతవార్త, సూర్యాపేట:**

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నాం. రైతుల ఆశలను వమ్ము చేయలేదు. ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న రైతుల ఆశలు చిగురించేలా చేశాం. ఏ ప్రభుత్వము సాధించలేని గొప్ప విజయాన్ని నమోదు చేసుకున్నాం. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం కూడా ఈ విధమైన చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటుందని అనుకోవడం లేదు. వరంగల్ డిక్లరేషన్‌ను అమలు చేశాం. అనుకున్నది సాధించడంలో సఫలమయ్యాం. ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతావని నిపుణులు చెప్పినప్పటికీ వెనకడుగు వేయలేదు. మాట తప్పం మడిమ తిప్పం అన్నట్లు ముందుకు సాగాం అనుకున్నది సాధించాం. అర్హులందరికీ ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి తీరుతామని ఆగస్టు 15లోపు ప్రక్రియను పూర్తి చేస్తామని కాంగ్రెస్ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా గురువారం రైతు రుణమాఫీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. రైతు వేదికలను ఆకర్షణీయంగా అలంకరించారు. ప్రబుత్వ కార్యక్రమం కావడంతో అధికారులు ఘనంగా సంబరాలను నిర్వహించడంలో సఫలీకృతమయ్యారు. సంబరాల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని కల్పించారు. ఇంటింటికి తిరిగి రైతు రుణమాఫీ అంశాన్ని తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలుపుకున్న విషయాన్ని గుర్తు చేశారు. గ్రామాల్లో స్వీట్లు కూడా పంపిణీ చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 నియోజకవర్గాలలో గ్రామ గ్రామాన రైతు రుణమాఫీ సంబరాలు అంబరాన్ని అంటాయి. 2022 మే 6న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ వరంగల్ వేదికగా చేసిన డిక్లరేషన్ అమలు చేసి తీరామని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.31వేల కోట్లు కూడా రుణమాఫీ చేయలేకపోయిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. సాహోసేపేతమైన నిర్ణయాన్ని తీసుకున్న ఘనత కాంగ్రెస్‌కు దక్కిందన్నారు. రైతును రాజును చేయడమే లక్ష్యమని ప్రభుత్వము నిర్ణయం తీసుకుంది. గురువారం రుణమాఫీకి సంబంధించి మార్గదర్శకాలను కూడా ప్రభుత్వము ప్రకటించింది. అందుకు అనుగుణంగా ఆరువులు అందరికీ రూ.2 లక్షల లోపు రుణమాఫీ జరగనుంది. నేరుగా రైతుల ఖాతాల్లో రుణమాఫీ జరగడంతో రైతులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొంతకాలంగా ఎదురుచూస్తున్న వారికి ప్రయోజనం కలిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 5.36లక్షల మంది రైతులకు రుణమాఫీ జరగనుంది. దశల వారీగా కార్యక్రమాన్ని అమలు చేయనున్నారు. ఆగస్టు 15లోపు నిర్ణయించిన ప్రకారము ప్రక్రియను పూర్తి చేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో లక్ష రూపాయలలోపు రుణం తీసుకున్న రైతులు 56,084 మంది ఉన్నారు. వీరందరికీ గురువారం రుణాల మాఫీ నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. హైదరాబాద్ నుండి హుఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఉద్దేశించి మాట్లాడారు. రైతు వేదికల వద్ద వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేయడంతో ముఖ్యమంత్రి రైతులతో మాట్లాడారు. సూర్యాపేట జిల్లాలో 2,70,853 మంది రైతులకు గాను రూ.2లక్షల రుణం పొందిన వారు సుమారు 1.42 లక్షల మంది ఉన్నారు. రూ.లక్ష రుణమాఫీ పొందే రైతులు 56,084 మంది ఉన్నారు. సూర్యాపేట జిల్లాలోని కోదాడ నియోజకవర్గంలో రూ.లక్ష రుణమాఫీ పొందే రైతులు 16,864 మంది ఉన్నారు. సూర్యాపేట నియోజకవర్గంలో 11,864 మంది, హుజూర్నగర్ నియోజకవర్గంలో 16,521 మంది, తుంగతుర్తి నియోజకవర్గంలో 11,209 మంది రైతులు రుణమాఫీ పొందుతున్నారు. పండుగ వాతావరణంలో రుణమాఫీ సంబరాలు జరిగాయి. కోదాడ నియోజకవరగనం మోతే మండలంలో జరిగిన రైతు రుణమాఫీ సంబరాల్లో కోదాడ ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రభుత్వము రైతులకు ఇచ్చిన హామీని అమలు చేసిందని, ప్రభుత్వాన్ని నిర్ణయము చారిత్రాత్మకమని పద్మావతి రెడ్డి అన్నారు. అర్హులందరికీ రుణమాఫీ జరుగుతుందన్నారు. అదేవిధంగా సూర్యాపేటజ, హుజూర్నగర్, తుంగతుర్తి, నల్లగొండ, దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడ, భువనగిరి, ఆలేరు, మునుగోడు, నకిరేకల్ తదితర నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు రుణమాఫీ సంబరాల్లో పాల్గొని ప్రభుత్వ విజయాలను వివరించారు. రాష్ట్ర రోడ్డు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా నల్గొండ నియోజకవర్గంలో పర్యటించారు. రుణమాఫీ సంబరాల్లో పాల్గొని ప్రసంగించారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేసేందుకు ప్రభుత్వము కృత నిశ్చయంతో ఉందన్నారు. హామీల అమలులో వెనకకు పోయే సమస్య లేదన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలన్నారు. రైతు వేదికల్లో రుణమాఫీ సంబరాలను వీక్షించారు. హైదరాబాద్ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన సందేశాన్ని విన్నారు. మునగాల, నడిగూడెం, కోదాడ, అనంతగిరి, నేరేడుచర్ల, గరిడేపల్లి, హుజూర్నగర్, మోతే తదితర మండలాల్లో రుణమాఫీ సంబరాలు ఘనంగా జరిగాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఏ గ్రామంలో చూసినా రుణమాఫీ సంబరాలు పండుగ వాతావరణాన్ని కలిగించాయి. మరో రెండు రోజులపాటు ఈ సంబరాలు జరగనున్నాయి.



## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, జులై 18**

రైతు సంక్షమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. గురువారం అనుముల మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో రుణమాఫీ సంబరాల్లో పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం చిత్తశుద్ధితో పని చేసి ఏకకాలంలోనే రైతులకు రుణమాఫీ అందిస్తుందని అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో రైతు రుణమాఫీ ద్వారా 17,176 మంది రైతులకు 92 కోట్ల రూపాయల లబ్ది చేకూరిందన్నారు. సంక్షేమాన్ని విస్మరించకుండా అభివృద్దిపై దృష్టి పెడతామని అభివృద్ధి ద్వారా మాత్రమే ప్రజలు ఎక్కువ కాలం గుర్తించుకునే అవకాశం ఉందన్నారు. ఇప్పటికే రాష్టంలో ఉచిత బస్సు ద్వారా 62 కోట్ల మంది మహిళలు ఉపయోగించుకున్నారని ప్రభుత్వం 2వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. గ్యాస్ ద్వారా 168 కోట్లు, గృహాజ్యోతికి 640 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. అంతకు ముందు వ్యవసాయ శాఖ అదన్వర్యంలో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డికి మహిళలు బతుకమ్మలు, బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సలహాదారులు యడవల్లి నరేందర్‌రెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, ఎంపీడీవో సుజాత, ఏవో సరిత, పీఏసీఎస్ చైర్మన్ రిక్కల మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, రావుల రాంబాబుయాదవ్, చల్లా మట్టారెడ్డి పాల్గొన్నారు.

## గృహజ్యోతి, మహాలక్ష్మి మంజూరుకు దరఖాస్తు చేసుకోవాలి : తహాశీల్దార్

**వేములపల్లి ప్రభాతవార్త:**

మండలంలో 28.12.2023 నుండి 06.01.2024 వరకు నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో గృహజ్యోతి పథకము, ఉచిత విద్యుత్తు 200 యూనిట్ల కొరకు, మహాలక్ష్మి పథకము గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకొని అర్హత కలిగి ఉండి మంజూరి కాని లబ్ధిదారులు దిగువ తెలిపిన జిరాక్స్ పేపర్లు తీసుకొని మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన సేవ కేంద్రంలో మంజూరి కొరకు దరఖాస్తు చేసుకొని ఎడిట్ చేయించుకోవాలని మండల తహసిల్దార్ శ్రీనివాస శర్మ తెలిపారు. గృహజ్యోతి 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు మంజూరి కోసం పాలన దరఖాస్తు రసీదు, రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్ కార్డు, రేషన్ కార్డు, చివరి నెల కరెంట్ బిల్లు జీరాక్స్‌లను తీసుకొని రావాలన్నారు. మహాలక్ష్మి పథకం గ్యాస్ రూ.500 సబ్సిడీ మంజూరి కొరకు ప్రజాపాలన దరఖాస్తు రసీదు, రేషన్ కార్డుకు అనుసంధానం చేసిన ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఎల్‌పీజీ గ్యాస్ కనెక్షన్ ఐడి నెంబర్ ఉన్న గ్యాస్ పాస్ పుస్తకము జిరాక్స్‌లను తీసుకొని రావాలని ఆయన సూచించారు. పైన తెలిపిన వివరములతో పాటు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు తమ మొబైల్ ఫోన్‌ను వెంట తీసుకురావాలన్నారు. ఆ మొబైల్‌కు ఓటిపి వస్తుందని, ఓటిపి నంబర్‌తో ప్రజాపాలన పోర్టల్‌లో దరఖాస్తు చేసుకున్న పథకం మంజూరీ కొరకు వివరములు ఎడిట్ చేసి అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# రుణమాఫీ ఈ రైతులకు రానట్టేనా..?



**చందంపేట, 18జులై, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో మాఫీ చేసేందుకు రంగం సిద్దం చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. నిన్న లక్షలోపు ఉన్న రైతులకు మాఫీ ప్రక్రియ ప్రారంభించింది. అందులో భాగంగానే చాలామంది రైతులు మండలంలో 50నుండి 90 వేల మధ్యలో లోన్ తీసుకున్నవారే ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. వాట్సప్ గ్రూప్‌లలో చక్కర్లు కొడుతున్న లిస్టులో రైతుల పేర్లు కనిపించకపోవడంతో ఆంధోళన చెందుతున్నారు. మాకు రుణమాఫీ అవుతుందో లేదో అనే సందిగ్ధంలో రైతులు ఆలోచనలో పడ్డారు. చందంపేట మండలంలోని వివిద గ్రామాల్లో ఉన్న రైతులు 2020-22 సంవత్సరంలో తీసుకున్న రుణాలు తీసుకున్న చాలామంది రైతుల పేర్లు వాట్సప్ గ్రూపులలో చక్కర్లు కొడుతున్న లిస్టులలో పేర్లు లేకపోవడంతో ఎవరిని ఆశ్రయించాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు రైతులు. అసలు ఈ రైతులకు రుణమాఫీ వర్తిస్తుందా లేదా అనే విషయాన్ని ఏ అధికారి క్లారిటీ ఇవ్వడం లేదని రైతులు పేర్కొంటున్నారు. మండలంలో ప్రతి గ్రామంలోనూ 50 నుండి 100 మంది మధ్యలో ఎక్కువగా లక్షలోపు రుణాలు తసుకున్నవాప ఉన్నారని రైతులు పేర్కొన్నారు. రైతు సదస్సులు పెట్టి రైతుల అభిప్రాయాలను పరిగణలోకి ప్రభుత్వం పరిగణలోకి తీసుకోలేదనే విషయం స్పష్టంగా అర్థమవుతోంది. లక్ష లోపు రుణం తీసుకున్న రైతుల రుణమాఫీ విధివిధానాలపై వ్యవసాయ అధికారులతో కానీ ప్రత్యేక అధికారులతోకానీ రైతులకు గ్రామాల్లో అవగాహన కల్పించికపోవడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందనే విషయాన్ని రైతులు చర్చించుకుంటున్నారు. లక్ష లోపు రుణం తీసుకున్న రైతులకు మొదటి విడతలో పేర్లు రాకపోవడంతో రుణమాఫీ అసలు అవుతుందో లేదో అనే క్లారిటీలేక రైతుల్లో గందరగోళం నెలకొన్న విషయం స్పష్టంగా కనబడుతోంది. ఇప్పటికైనా ఈ లక్షలోపు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీపై ఉన్న నియమ నిబంధనలు గ్రామాల్లో వ్యవసాయ అధికారులతో అవగాహన కల్పించే కార్యక్రమాలు చేస్తే బాగుంటుందని పలువురు విద్యావంతులు కోరుతున్నారు.

నాకు రుణమాఫీ అవుతుందో లేదో అర్థం కావడంలేదు: యువరైతు జీవన్‌కుమార్, చందంపేట మండలం నేను 2020 సంవత్సరంలో వ్యవసాయ పెట్టుబడికోసం 80వేలు లోన్ తీసుకున్నా. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటివిడతలో లక్షలోపు రుణమాఫీ చేస్తామని చెప్పింది. కానీ మొదటి విడత లిస్టులో నాపేరు లేదు. నాకు రుణమాఫీ అవుతుందో లేదో అర్థం కావడంలేదు.

**రుణమాఫీ మాకు వర్తిస్తుందా...: రైతు లోటావత్ పకిరా నాయక్, గ్రామం:యల్మలమంద**

నేను 2020 సంవత్సరంలో 2 ఎకరాల భూమి పెట్టి వ్యవసాయం పెట్టుబడి కోసం యూనియన్ బ్యాంకులో 50వేలు రుణం తీసుకున్న. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు 2 లక్షల రుణమాఫీ చేస్తామని మేనిఫెస్టోలో పెట్టింది. అధికారంలోకి వచ్చిన తరువాత రైతులకు ఇచ్చిన వాగ్దానం ప్రకారం 2 లక్షల రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించింది.

కానీ మొదటివిడతలో లక్ష లోపు రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పింది.

చాలామంది రైతులు లక్షలోపు రుణాలు తీసుకున్నవారి పేర్లు లిస్టులో లేవు. అసలు రుణమాఫీ మాకు వర్తింస్తుందా లేదా అనే విషయం అర్థం కావడంలేదు.

# హామీ అమలు చేసిన రైతు పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

## - రాహుల్ గాంధీ, సిఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ చిత్రపటాలకు పాలాభిషేకం



హుజూర్‌నగర్‌టౌన్ జూలై 18 (ప్రభాతవార్త)

అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకిచ్చిన హామీల్లో భాగంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే విడతలో రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేసి రైతు పక్షపాతి ప్రభుత్వంగా మరోసారి రుజువు చేసుకుందని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావులు అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ అమలును హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు హుజూర్‌నగర్ పట్టణంలో రాజీవ్ చౌక్ వద్ద ఏఐసిసి నేత రాహుల్ గాంధీ, సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రైతులకు మేలు చేసే రుణమాఫీ అమలు చేయడం గొప్ప నిర్ణయమని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రూ.7 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టి రూ.లక్ష రుణమాఫీ కోసం పదరాని పాట్లు పడిందన్నారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వంగా ఒక్కొక్క హామీ అమలు చేస్తూ రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లయ్య, గల్లా వెంకటేశ్వర్లు, పోతుల జ్ఞానయ్య, అజీజ్‌పాషా, జక్కుల వీరయ్య, మన్సూర్ అలీ, ఐల వెంకన్నగౌడ్, సైదామేస్త్రీ, కస్తాల శ్రావణ్‌కుమార్, పల్లపు వెంకటేశ్వర్లు, వినాయకరావు, బెల్లంకొండ వెంకటనారాయణ, సమ్మెట సుబ్బరాజు, మేళ్లచెరువు ముక్కంటి, పాశం రామరాజు, చప్పిడి సావిత్రి, లచ్చుమల్ల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## రీ వెరిఫికేషన్‌లో పదిలో స్టేట్ ర్యాంక్ సాధించిన శ్రీవాణి పాఠశాల విద్యార్థి

నేరేడుచర్ల జూలై 18 (ప్రభాతవార్త)



మూల్యాంకనంలో జరిగిన తప్పిదంతో స్టేట్ ర్యాంక్ కోల్పోయిన మా పాఠశాల విద్యార్థి పట్టు వదలని విక్రమార్కుడిలా రీ వెరిఫికేషన్ చేయించుకొని స్టేట్ ర్యాంక్ సాధించుకున్నట్లు నేరేడుచర్ల శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ కొణతం సీతారాంరెడ్డి గురువారం వెల్లడించారు. గత మార్చి నెలలో జరిగిన 10వతరగతి పరీక్షల్లో భాగంగా మూల్యాంకనంలో పరీక్ష పత్రం దిద్దిన ఉపాధ్యాయిని అజాగ్రత్తతో తెలుగులో 10 పాయింట్లు రావలసిన విద్యార్థి సంజయ్‌కు 8 పాయింట్లు రావడంతో స్టేట్ ఫస్ట్ ర్యాంకును కోల్పోయాడు. అన్ని సబ్జక్టుల్లో 10 జిపిఏ సాధించి తెలుగులో మాత్రం 8 పాయింట్లు సాధించడంతో మొత్తం 9.7 జిపిఏకు పరిమితమయ్యాడు. ఫలితాలు విడుదల అయినప్పటి నుండి తన మార్కుల పట్ల అసంతృప్తితో పట్టు వదలని విక్రమార్కుడిలా రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోగా తెలుగులో కౌంటింగ్ తప్పిదంతో రాత పరీక్షలో 80 మార్కులకు 77 మార్కులు రావలసి ఉండగా కేవలం 57 మార్కులు మాత్రమే వేశారు. నేడు ఎస్ఎస్‌సిపరీక్షల విభాగం నుండి వెలువడిన రీ వెరిఫికేషన్ ఫలితంలో తెలుగులో 10కి 10 జిపిఏ సాధించాడు. స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థి సంజయ్‌ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన రుణమాఫీ సంబరాలు

నేరేడుచర్ల జూలై 18 (ప్రభాతవార్త)



రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ సందర్భంగా నేరేడుచర్లలో గురువారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన కూడలిలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదలశాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కేక్‌కట్ చేసి బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, వైస్ చైర్మన్ అలక సరిత సైదిరెడ్డి, కౌన్సిలర్ రణపంగ నాగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, మాజీ జడ్పీటిసి రాపోలు నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ నర్సింహారావు, శ్రీనివాసరెడ్డి, కొణతం ఆదిరెడ్డి, కొణతం సీతారాంరెడ్డి, ల్యాలావు కృష్ణమూర్తి, గజ్జల కోటేశ్వరరావు, కట్ట రామారావు, కట్ట గణేష్‌రెడ్డి, వీరారెడ్డి, నర్సిరెడ్డి, ఆకారం వెంకటేశ్వర్లు, గుంటూరు శ్రీను, బాల్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, సైదానాయక్, అమరారపు శ్రీరాములు, సైదులు, చింతమల్ల సైదులు, పాండునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీపట్ల హర్షం వ్యక్తం

నూతనకల్,18జూలై,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా రైతులకు ఇచ్చిన రైతు రుణమాఫీ అమలు చేయడంపై గురువారం మండల పరిధిలోని తాళ్లసింగారం రైతు వేదికలో అధికారులు ,రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రైతుల కష్టాలను తెలుసుకుననన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని ఇది రైతుల ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ నిరూపించిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి ,పిఏసిఎస్ చైర్మన్ నాగం జయసుధ అన్నారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటి చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి, మహేశ్వరంచంద్రశేఖర వెంకన్న, కందాల దామోదర్‌రెడ్డి, సంజీవరెడ్డి, సత్యనారాయణ, లింగయ్య, పాపయ్య, ఉప్పారాం, కిషన్‌రావు, తొనకనూరి సైదులుగౌడ్, బొడ్డుపల్లి అంజయ్య, కృష్ణ,నాయక్, జిల్లా అశోక్ యాదవ్, ఇరుగు కిరణ్, బంటు క్రాంతి, బంటు బద్రి, కారింగుల రాజు, దేవరకొండ సాయి, అధికారులు , మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్‌రావు, ఎంపిడివో సునీత, ఏవో మురళి, ఏఈవో శ్రావణి, జానయ్య, ఆయా శాఖల అధికారులు ,ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన

తిరుమలగిరి (ప్రభాతవార్త):



డ్రగ్స్ తీసుకునే పిల్లలపై తల్లిదండ్రులు నిఘా పెట్టి వారి ప్రవర్తన ఎప్పటికప్పుడు పరిశీలించి పోలీసులకు సమాచారం అందించాలని నాగారం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రఘువీర్ రెడ్డి చెప్పారు. తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపులే బీసీ వెల్ఫేర్ పాఠశాలలో గురువారం డ్రగ్స్ నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రగ్స్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, పిల్లల ప్రవర్తనపై నిఘా పెట్టాలని, విద్యార్థుల ప్రవర్తనపై అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కే.సత్యనారాయణ, ప్రిన్సిపాల్ సునిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల వినియోగం వల్ల ఏర్పడే దుష్ప్రభావాలపై అవగాహన

హుజూర్‌నగర్‌టౌన్ జూలై 18 (ప్రభాతవార్త)

మాదక ద్రవ్యాలు, గంజాయి సేవించడం, రవాణాపై గురువారం హుజూర్‌నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో, బాలల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఐజి.ముత్తయ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల జరిగే నష్టాలను, డ్రగ్ కేసుల వల్ల విధించే శిక్షలను విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల, హైస్కూల్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజి మంత్రి జగదీశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నూతనకల్,18జూలై,(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం మాజి మంత్రి జగదీశ్వర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులను కట్‌చేసి స్వీట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, బత్తుల సాయిల్ గౌడ్, చూడి లింగారెడ్డి, గాదుదుల లింగరాజు, మహేశ్వరం మల్లిఖార్జున్ ,రేసు వెంకటేశ్వర్లు, సైదులు, మల్లయ్య, ఉప్పల వీరు యాదవ్, మొరియాల మహేష్, కొత్వాల మహేష్, కొత్వాల నరేష్, బొడ్డుపల్లి సతీష్, జూకూరి వెంకట చారి, తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన

నూతనకల్,18జూలై,(ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఏర్పాటు చేసిన మత్తుపదార్థాలపై అవగాహ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ జూకూరి సైదులు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయివంటి పదార్థాలు ప్రాణాంతకమమైనవని వాటిని ఉపయోగించరాదని, వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి రాములు నాయక్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, రాము, తదిరులు పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాలలో ఆరోగ్య శిబిరం, అవగాహన

తిరుమలగిరి (ప్రభాతవార్త):

తిరుమలగిరి మునిసిపాలిటీలోని కస్తూరిబా పాఠశాలలో ఆరోగ్య విద్యార్థులకు గురువారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మల్లెల వందన మాట్లాడుతూ.. సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. కీటక జనిత వ్యాధులు గురించి కలుషితమైన ఆహారం, నీళ్ల ద్వారా వచ్చే వ్యాధులపైన తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.మాలోతు బిచ్చు నాయక్, సూపర్ వైజర్ స్వరూప కుమారి, డాక్టర్ మచ్చ శిరీష, ప్రిన్సిపాల్ సుష్మిత, నరసింహారెడ్డి, విజయ్, ధనమ్మ, ఆశ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

